# తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దిన పత్రిక

TELUGU DAILY

కామారెడ్డి | శనివారం, | పేజీలు: 8
సంపుటి: 2 సంచిక: 238 | జూన్ 29, 2024 | వెల: రూ.3/-

PUBLISHED FROM HYDERABAD, NALGONDA, KARIMNAGAR, WARANGAL, KHAMMAM, VIJAYAWADA, VISHAKHAPATNAM, TIRUPATI




## ఆగని వలసలు..

- కాంగ్రెస్ పార్టీలోకి మరో బీఆర్ఎస్ ఎమ్మెల్యే..
- బీఆర్ఎస్‌కు షాక్‌మీద షాక్‌లు
- తాజాగా కారు దిగి హస్తం గూటికి చేరుకున్నా చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య..
- కాలె యాదయ్య చేరికతో కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సంఖ్య ఆరుకు చేరింది
- బీఆర్ఎస్ఎల్పీ విలీనమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి పావులు కదుపుతున్నట్టు రాజకీయ వర్గాల్లో చర్చ


# భూకబ్జాలపై కన్నెర్ర!

ఎక్కడ ఖాళీగా ఉందా అని ఎదురుచూసేవాడే. కనిపిస్తే క్షణాల్లో కబ్జా చేయడం.

ఈ కబ్జాలపై సీరియస్‌గా ఫోకస్ పెట్టిన సర్కార్

కోట్ల రూపాయల విలువచేసే ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి మళ్లీ కోర్టులను ఆశ్రయిస్తున్న నిందితులు

ఇక మరికొందరు ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకుంటున్నారు.



హైదరాబాద్

ప్రతి ఒక్కడి కన్ను సర్కార్ భూమిపైనే.. ఎక్కడ ఖాళీగా ఉందా అని ఎదురుచూసేవాడే. కనిపిస్తే క్షణాల్లో కబ్జా చేయడం. ఇది మనం రెగ్యులర్‌గా చూస్తునే ఉంటాం. మొన్నటి మియాపూర్ ఉదంతం కూడా సేమ్ ఇలాంటిదే.. అందుకే సర్కార్ ఈ కబ్జాలపై సీరియస్‌గా ఫోకస్ పెట్టింది. అలాంటివాటికి చెక్ పెట్టాలని నిర్ణయించింది. ఇందుకోసం ఓ ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలని డిసైడ్ అయ్యారు సీఎం రేవంత్ రెడ్డి.. ఇంతకీ ఏంటా విభాగం.. ఆ వింగ్ చేసే పని ఏంటి? కబ్జా. డైలీ కాకపోయినా.. వీక్లీ ఒకసారైనా మనం ఈ పదం పలకడమో.. వినడమో.. చూడటమో చేస్తాం.మరీ ముఖ్యంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కబ్జాకు

## దొంగల్ల కలిసెటోళ్ల గురించి బాధలేదు



- జంపింగ్ ఎమ్మెల్యేలపై కేసీఆర్ షాకింగ్ కామెంట్స్
- పార్టీని వీడి దొంగలతో కలిసేటోళ్ల గురించి బాధలేదు..
- రాష్ట్రం సాధించిన మనకు గిదో లెక్కనా..?
- పార్టీయే నాయకులను తయారు చేస్తది తప్ప.. నాయకులు పార్టీని ప్రభావితం చేయలేరు.
- నాడైనా నేడైనా నాయకులను తయారు చేసుకున్నది పార్టీనే..
- కొన్ని సార్లు అబద్ధపు ప్రచారాలను నమ్మి ప్రజలు మోసపోతారు
- మొన్నటి ఎన్నికల్లో అదే జరిగింది
- మనం ఏ హెూదాలో ఉన్న ప్రజల కోసం పని చేయాల్సిందే

ఎర్రవల్లి

బీఆర్ఎస్ పార్టీని వీడి దొంగలతో కలిసేటోళ్ల గురించి బాధలేదు.. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మనకు గిదో లెక్కనా..? అని బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో పార్టీ కార్యకర్తల సమావేశం శుక్రవారం కూడా కొనసాగింది. కోరుట్ల, జగిత్యాల నియోజకవర్గాల నుంచి వందలాదిగా తరలివచ్చిన కార్యకర్తలు, నేతలతో కేసీఆర్ సమావేశమయ్యారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఒకరి తర్వాత మరొకరు వరుసగా అధికార కాంగ్రెస్ పార్టీలోకి జంపింగ్ చేస్తున్న నేపథ్యంలో ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. పార్టీ నుంచి పోయి



## భారత విదేశాంగ కార్యదర్శిగా విక్రమ్ మిస్రీ..

- జూలై 15న బాధ్యతల స్వీకారం
- ఈ నియామకానికి కేంద్ర క్యాబినెట్ అప్పాయింట్‌మెంట్స్ కమిటీ ఆమోదం
- ప్రస్తుతం భారత విదేశాంగ కార్యదర్శిగా పనిచేస్తున్న వినయ్ క్వాట్రా

## గనులపై కిం కర్తవ్యం!

- గత తొమ్మిదేళ్లుగా తెలంగాణ సర్కార్ ఒక్క మినరల్ బ్లాక్ ను కూడా వేలం వేయలేదన్న కేంద్ర గనుల శాఖ
- బొగ్గు గనుల వేలంపై పట్టుబడుతోన్న కేంద్రం
- తెలంగాణలో గనుల వేలంపై కేంద్రం ఘాటుగా స్పందన
- జూన్ 30 నాటికి కనీసం ఆరింటికయినా వేలం పూర్తి చేయాలని స్పష్టం
- పక్క కేంద్రం తీరును రాష్ట్ర కాంగ్రెస్ దుయ్యబడుతుండగా నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంది కేసీఆర్ తీరు.



హైదరాబాద్

బొగ్గు గనుల వేలంపై కేంద్రం పట్టుబడుతోంది తెలంగాణలో గనుల వేలంపై కేంద్రం ఘాటుగా స్పందించింది. గత తొమ్మిదేళ్లుగా తెలంగాణ సర్కార్ ఒక్క మినరల్ బ్లాక్ ను కూడా వేలం వేయలేదని కేంద్ర గనుల శాఖ పేర్కొంది. అందుకే జూన్ 30 నాటికి కనీసం ఆరింటికయినా వేలం పూర్తి చేయాలని స్పష్టం చచేసింది. ఓ పక్క కేంద్రం తీరును రాష్ట్ర కాంగ్రెస్ దుయ్యబడుతుండగా నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంది కేసీఆర్ తీరు. అంతేకాదు బొగ్గు గనుల వేలం విషయంలో బీఆర్ఎస్ డబుల్ డ్రామాను ఇప్పుడు జనం గమనిస్తున్నారు. పదేళ్ల క్రితం అధికారంలోకి వచ్చి రాగానే బీఆర్ఎస్ 80 మిలియన్ టన్నుల నిక్షేపాలు ఉన్న అది పెద్ద తాడిచెర్ల బొగ్గు గనిని



# కేసీఆర్ చేసిన తప్పులు మేం చేయం

4 రోజుల్లో రైతు రుణమాఫీపై మార్గదర్శకాలు..

పంట రుణాల మాఫీకి రేషన్ కార్డు ప్రమాణికం కాదు..

కుటుంబాన్ని గుర్తించడం కోసం మాత్రమే.. పాస్ బుక్ ఆధారంగానే రుణ మాఫీ ఉంటుంది

రాష్ట్ర ఖజానాకు ఆర్థిక భారం ఉన్న సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నాం

- కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులపై దృష్టి సారించాం
- "పీసీసీ రేసులో ఎవరైనా ఉండొచ్చు. సామాజిక న్యాయంలో భాగంగా
- బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈబీసీలు, మహిళలు ఇలా ఏ వర్గానికి చెందిన వారైనా ఉండొచ్చు
- గత ప్రభుత్వం హయాంలో బడ్జెట్ విషయంలో అలాంటి తప్పులు ఏమి చేయదు
- కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ వస్తుంది
- కాంగ్రెస్ బీఫామ్ మీద గెలిచిన వారికే మంత్రి పదవి : సీఎం రేవంత్ రెడ్డి

ఢిల్లీ

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన తప్పులు, తాము చేయమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణా రాష్ట్రానికి 7 లక్షల కోట్లకు పైగా అప్పులున్నాయని చెప్పారు. ఢిల్లీ వేదికగా సీఎం రేవంత్ ఈరోజు(శుక్రవారం) మీడియాతో మాట్లాడారు. వాటి వడ్డీ ఏమాత్రం తగ్గినా ప్రతి ఏటా రూ.1000 కోట్ల వరకు ప్రభుత్వానికి ఆదా అవుతుందని చెప్పారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల పోస్టింగ్స్‌లో రూల్స్ బ్రేక్ చేయదలుచుకోలేదని అన్నారు. కొత్త పీసీసీ చీఫ్ నియామకం, సామాజిక సమీకరణాలు దృష్టిలో ఉంచుకుని హై కమాండ్ డిసైడ్ నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. "కాంగ్రెస్ బీ ఫామ్ మిద గెలిచిన వారికి మాత్రమే పదవులు వచ్చాయి. పీసీసీ చీఫ్‌గా రెండు ఎన్నికలు పూర్తి చేశా. జూలై 7 తో మూడేళ్లు పీసీసీ పూర్తి కానుంది. పీసీసీ , కేబినెట్ విస్తరణ నిర్ణయాలు ఒకే సారి ఫైనల్ అవుతాయి. తెలంగాణలో కరెంట్ కోతలు లేవు.. సరిపడ విద్యుత్‌ను కొంటున్నాం. పంట రుణాల మాఫీకి రూ. రెండు లక్షలు పరిమితం చేస్తాం. రేషన్ కార్డ్ కుటుంబ గుర్తింపు కోసం మాత్రమే. రుణమాఫీపై 4 రోజుల్లో మార్గ నిర్దేశకాలు విడుదల చేస్తాం. రాష్ట్రంలో విద్యుత్ కొరతలు లేవు , కంపెనీలో మెయింటెనెన్స్ తప్ప.

## ఉద్యోగులు అంకిత భావంతో పనిచేసి ప్రజల మన్ననలు పొందాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 28: జిల్లా అధికారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కామారెడ్డి ఐ డి ఓ సి లో ఆత్మీయ పదవి విరమణ సన్మాన సభ సమావేశానికి ముఖ్యఅతిథిగా కలెక్టర్ హాజరై మాట్లాడారు. పదవి విరమణ పొందిన ఉద్యోగులు సమాజ సేవలో భాగస్వాములు కావాలని సూచించారు. పదవి విరమణ పొందిన డిపిఆర్ఓ శాంతి కుమార్, జిల్లా పశు సమర్ధక శాఖ అధికారి సింహ రావు దంపతులను జిల్లా కలెక్టర్ సన్మానం చేశారు. జిల్లా అధికారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పదవి విరమణ పొందిన ఉద్యోగులకు ఘనంగా సన్మానం చేశారు. జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పదవి విరమణ పొందిన ఇద్దరు జిల్లా అధికారులు విధి నిర్వహణలో ఆదర్శంగా పనిచేశారని, వారిని స్ఫూర్తిగా తీసుకొని జిల్లా అధికారులు పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా అధికారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాజారాం, ప్రతినిధులు దయానంద్, సతీష్ కుమార్, భాగ్యలక్ష్మి, రమ్య, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు నరాల వెంకటరెడ్డి, కార్యదర్శి బి. సాయిలు, జిల్లా గెజిటెడ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు దేవేందర్, ప్రధాన కార్యదర్శి సాయి రెడ్డి, వివిధ శాఖల ఉద్యోగులు, పాత్రికేయులు పాల్గొన్నారు.

## మద్దూరు నూతన తహసీల్దార్ బాధ్యతలు చేపట్టిన సంజీవ్ కుమార్.



తెలంగాణ కెరటం మద్దూరు ప్రతినిధి జూన్(28): మద్దూరు మండల నూతన తహసీల్దార్ గా శుక్రవారం రోజున సంజీవ్ కుమార్ బాధ్యతలు చేపట్టారు. రెవెన్యూ సిబ్బంది తహశీల్దార్ గా విధులు నిర్వహించిన అనంత రెడ్డి కి వీడ్కోలు పలుకుతూ నూతన తహశీల్దార్ కి స్వాగతం పలికారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కులం ఆదాయ ధ్రువ పత్రాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరువ చేసి మండలాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానన్నారు. అనంతరం వీఆర్ఓలు, వీఆర్ఏ రెవెన్యూ సిబ్బంది తో సమావేశమయ్యారు. సిబ్బంది అందరూ తమ విధుల పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించాలన్నారు.

## హైదరాబాద్ మరియు సికింద్రాబాద్ జంట నగరాల్లో మొహర్రం మాసం ఏర్పాట్లు











తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 28: హైదరాబాద్ మరియు సికింద్రాబాద్ జంట నగరాల్లో మొహర్రం మాస ఏర్పాట్లను సమీక్షించేందుకు BC సంక్షేమ & రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన సన్నాహక సమావేశంలో తెలంగాణ ప్రభుత్వ (SC, ST, BC & మైనారిటీలు) సలహాదారు శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ పాల్గొన్నారు.

శుక్రవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో జరిగిన సమావేశంలో మైనారిటీ సంక్షేమ శాఖాధిపతులు, హైదరాబాద్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు



## నూతన జాతీయ విద్యావిధానం పై అవగాహన



తెలంగాణ కెరటం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి : జూన్ 28: కౌటాలా మండల కేంద్రంలోని రైతువేదికలో అంగన్వాడి టీచర్లకు నూతన జాతీయ విద్యా విధానం పై శిక్షణ తరగతులను సిర్పూర్ ప్రాజెక్టు సీడీపీవో విజయ లక్ష్మి ఆధ్వర్యంలో మాస్టర్ ట్రైనర్ లుగా సూపర్వైజర్లు షకిర బేగం,కరుణ లు ప్రారం భించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈసిసి. రెండవ రోజు శిక్షణ ఇవ్వడం జరిగింది ఇందులో భాగంగా 10 అంశాల తో 5 అభివృద్ధులుగా మెదడు అభివృద్ధి, పాటలు, ఆటలు, కథలు గురించి చెప్పడం జరిగిందన్నారు. నూతన జాతీయ విద్య విధానంలో భాగంగా గతంలో ఉన్న పూర్వ ప్రాథమిక విద్యావిధానాన్ని సరళీకృతం చేసన్తూ నూతనంగా పొందుపరిచిన విషయాలపై అంగన్వాడి టీచర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో సిర్పూర్ (టి) సిడిపిఓ విజయలక్ష్మి , సూపర్వైజర్లు షకీరా బేగం, కరుణ, పద్మ,శంకరమ్మ, హసీనా బేగం,అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూన్ 28): నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూర్ మండలం కొండనాగుల గ్రామంలో గల ఉమామహేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వివిధ సబ్జెక్టులను బోధించేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సిహెచ్ రామచంద్రం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కామర్స్-2, తెలుగు-1, ఇంగ్లీష్-1, చరిత్ర-1, రాజనీతి శాస్త్రం ఒకటి పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్-1, కంప్యూటర్ సైన్స్-1, ఖాళీలు ఉన్నాయని ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 29 తేదీ లోపల దరఖాస్తు చేసుకోవాలని సూచించారు

# బి.ఆర్.ఎస్ పార్టీలోనే ఉంటా.

- నా కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు చివరి శ్వాస వరకు భారత రాష్ట్ర సమితి పార్టీలోనే ఉంటా.
- ప్రాణం ఉన్నంతవరకు బి ఆర్ ఎస్ పార్టిలోనే ఉంటా.
- పార్టీ మారే పరిస్తితి మతి స్థిమితం లేనోడు,ఆత్మ విశ్వాసం లెనోడు, ఉసర వెళ్లుళ్ళ పార్టీలు మారుతారు.
- కర్రే రమేష్ భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం నాయకుడు,మెదక్ జిల్లా.



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 28: గత అసెంబ్లీ ఎన్నికల్లో మరియు పార్లమెంట్ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి పార్టీ కొన్ని అనివార్య కారణాల వలన ఎన్నికలలో ఓటమి అయినది. ఈ ఓటమినీ ఒక చిన్న స్పీడ్ బ్రేక్ లాంటిది, మాత్రమే ఈ పరిస్తితి తట్టుకోలేక కొందరు బి.ఆర్.ఎస్ పార్టీ నేతలు, సీనియర్ నాయకులు, నాయకురాలు, కార్యకర్తలు పార్టీని వీడి వెళ్లిపోవడం సిగ్గు చేటు.ఆపదలో ఉన్నప్పుడే అండగా ఉండేది పోయి, తమతమ సొంత లాబల కోసం, సొంత ప్రయోజనాల కోసం, వారి వారి ఆత్మ గౌరవం చంపుకొని ఇతర పార్టీలకు పోవడం వారి విజ్ఞతకు వాదులుతున్నాము. మేము ఏది ఏమైనా బి.ఆర్.ఎస్ పార్టీలోనే ఉంటాము. మళ్ళీ కొద్ది రోజుల్లోనే తెలంగాణాలో బి.ఆర్.ఎస్ పార్టీ అధికాంలోకి రావడం ఖాయం ఇది వాస్తవం. కష్టంలో నైనా,నష్టంలో నైన, సుఖం లోనైన,భారత రాష్ట్ర సమితి పార్టీనీ విడేది లేదు. భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం నాయకులుగా పని చేస్తాము.

మా పైన కొందరు ఇతర పార్టీ నాయకులు కార్యకర్తలు,దుష్ప్రచారం చేస్తున్నారు.దయచేసి అలాంటివి మాట్లాడకూడదని వారికి మనవి. నా కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు చివరి శ్వాస వరకు కూడా బి.ఆర్.ఎస్. పార్టీలోనే ఉంటా.

ఎట్టి పరిస్థితుల్లోనూ కూడా పార్టీ మారే ఆలోచన లేదు. బీ.ఆర్.ఎస్ పార్టీ అధిష్టానం ఒక్కసారి భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం మెదక్ జిల్లా బాధ్యతలకు అవకాశం ఇస్తే పార్టీ కోసం నా వంతు కృషి చేస్తానని, పార్టీ బలోపేతం కోసం కష్టపడుతనని తెలుపుకుంటు భారత రాష్ట్ర సమితి రాష్ట్ర కమిటీ అధిష్టానాన్ని మరియు జిల్లా పార్టీ అధిష్టానాన్ని కోరుకుంటున్నాను. బి.ఆర్.ఎస్ ,బి.ఆర్.ఎస్వి మిత్రులకు శ్రేయోభిలాషులకు, పార్టీ పెద్దలకు, సీనియర్ నాయకులకు, కార్యకర్తలకు, అన్నలకు,తమ్ముళ్లకు నాయొక్క హృదయపూర్వక నమస్కారములుతెలియజేస్తూనేను గత కొద్ది రోజులుగా భారత రాష్ట్రసమితి పార్టీ జిల్లా అధిష్టానానికి పెద్దలకు, మరియు ముఖ్యంగా నన్ను ఈ స్థాయికి తీసుకువచ్చిన ప్రింట్ మీడియా,ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులకు నాయొక్క నిండు హృదయ పూర్వక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నమస్కారాలు తెలుపుకుంటూ.నాతోటి స్నేహితులకు, పార్టీ కార్యకర్తలకు, సోషల్ మీడియాలో గానీ,వార్త పత్రికల్లో గానీ, మీకు గానీ, గత కొద్ది రోజులుగా బి ఆర్ ఎస్ పార్టీ ఓటమినీ తట్టుకోలేక నేను ఆవేదనతో చాలా భాదతో మీకందరికీ దూరంగా ఉన్నాను.

మన భారత రాష్ట్ర సమితి పార్టీ ఓటమిని జీర్ణించుకోలేక, పోతున్నాను. ఐనా మళ్ళీ కేసీఆర్ గారు ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన తరువాతే జిల్లా లో గానీ ,మీకు గానీ, అందుబాటులో ఉంటాను.

## నీట్ పరీక్ష రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన






తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూన్ 28): నీట్ పరీక్ష రద్దు చేసి, తిరిగి నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులతో శుక్రవారం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నేతలు మాట్లాడుతూ పేద విద్యార్థుల పక్షాన భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ పోరాడుతుందని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు ఎండి సయ్యద్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఎండి సుల్తాన్, అచ్చంపేట టౌన్ కమిటీ సభ్యులు అంజు, డివిజన్ కమిటీ అధ్యక్షులు సమీర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవం

- ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హోప్ ఆధ్వర్యలో..



మేడ్చల్ మల్కాజిగిరి / జవహర్ నగర్, జూన్ 28 (తెలంగాణ కెరటం): కాప్రా మండలం జవహర్ నగర్ మున్సిపాలిటీ లోని గబ్బిలాల పేటలో ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హోప్ ఆధ్వర్యలో నిర్వహించిన కార్యక్రమానికి మేయర్ శాంతి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. జవహర్ నగర్ ప్రజలు ఆరోగ్యం గురించి ప్రతి ఒక్కరూ శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని అన్నారు. హ్యాండ్ అండ్ హోప్ సంస్థ యాజమాన్యానికి, పాల్గొన్న వైద్యులకు, వైద్య సిబ్బందికి ఘనంగా సన్మానించి అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు రాబోయే రోజుల్లో మరిన్ని చేపట్ట వలసిందిగా సూచిస్తూ.. తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా మీకు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కార్పొరేటర్లు, బస్తీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ప్రేమ పెళ్లి చేసుకున్నవారిపై 'క్రైమ్ ట్యాక్స్'

తమిళనాడులోని వడక్కలూర్‌లో ప్రేమ పెళ్లి చేసుకున్నవారికి కొన్ని తరాల నుంచి 'కుట్ర వరీ'(క్రైమ్ ట్యాక్స్) విధిస్తున్నారు. చెల్లించకపోతే గ్రామంలోకి అనుమతి ఉండదు. కొన్ని సందర్భాల్లో ఇంటింటికీ తిరిగి తప్పు చేశానని క్షమాపణలు చెప్పాలి. గ్రామపంచాయతీ వద్ద క్షమాపణ చెప్పి రూ.500 ట్యాక్స్ చెల్లించాలి. కొందరు దీన్ని తప్పుపడుతుంటే ఆ ట్యాక్స్ ఆలయ అభివృద్ధికి వెచ్చిస్తామని, ఇందులో తప్పేం లేదని గ్రామ పెద్దలంటున్నారు.

## రామాయంపేట తాసిల్దార్ కార్యాలయంలో ధరణిపై రివ్యూ.

- మెదక్ ఆర్ డి ఓ రమాదేవి.



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 28: ధరణి ఫైల్ పై శుక్రవారం మెదక్ రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ రమాదేవి రివ్యూ సమావేశం నిర్వహించడం జరిగిందని రామాయంపేట తహసిల్దార్ రమాదేవి తెలిపారు. ధరణితోపాటు రామాయంపేట పట్టణంలో నుండి నేషనల్ హైవే పై ఎక్కడెక్కడ నుండి రోడ్డు పోతుందని ఆమె సూచారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, దరఖాస్తులు పెండింగ్లో ఎట్టి పరిస్థితిలో ఉండరాదని ఆమె అధికారుల సూచించారు. జనన, మరణ, కుల, ఆదాయ ధ్రువ పత్రాలు ఇవ్వడంలో ఎలాంటి జాప్యం చేయాలని ఆమె అధికారులకు ఆదేశాలుగా చేస్తారు. నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## పైరవి కారుల మాటలు నమ్మొద్దు

- జులై మాసం తర్వాత కళ్యాణ లక్ష్మి చెక్కుతో పాటు తులం బంగారం
- కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి: కళ్యాణ లక్ష్మి చెక్కులను ఇప్పిస్తామని చెబుతూ డబ్బులు వసూలు చేసే పైరవీ కారులను నమ్మకూడదని.నేను కాంగ్రెస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రతి పని పారదర్శకంగా జరుగుతోందని ఎక్కడ ఎవరికి ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పెద్దమందడి మండల పరిధిలోని కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు మంజూరైన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన 36 మందికి షాదీ ముబారక్, కల్యాణ లక్ష్మి, చెక్కులు మంజూరయ్యాయని, పెండింగ్ లో ఉన్న మరో 105 చెక్కులను త్వరలోనే అందిస్తామని ఎంఎల్ఏ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలలోని ఆడబిడ్డల ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్క లబ్ధిదారునికి ఉండాలని ఆయన అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ రఘు ప్రసాద్, జెడ్పిటిసి రఘుపతి రెడ్డి, వైస్ ఎంపీపీ భారతి, సింగిల్ విండో అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి ఎంపీడీవో సద్గుణ, ఎంపీటీసీలు మాజీ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు

# బొగ్గు గనుల వేలం పాటను ఆపాలి

**- బొగ్గు గనులను ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణికి అప్పగించాలి.**
**- సిపిఐ ఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్ మల్లేష్ డిమాండ్.**




తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూన్ 28): మంచిర్యాల జిల్లా శ్రావణపల్లిలో బొగ్గు గనుల వేలంపాటను ఆపాలని డిమాండ్ చేస్తూ నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్ మల్లేష్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత బొగ్గు గనులను తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బొగ్గు గనులను ప్రైవేటీకరణ చేయాలని పూనుకోవడం జరిగిందని, ఇప్పటికే గత పది సంవత్సరాల నుండి బిజెపి ప్రభుత్వం దేశవ్యాప్తంగా 500 బొగ్గు బ్లాక్ లు ఉంటే ఇప్పటికే 300 బొగ్గు గనుల బ్లాకులను ప్రైవేటీకరణ చేయడం జరిగిందని అన్నారు. శ్రావణపల్లి బ్లాకును వేలంపాట వేయడం జరిగిందని, ఈ వేలం పాటలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పాల్గొనడం జరిగిందని, వీరిని సిపిఎం పార్టీ గనులను వేలంపాట వేయడం పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. దీనివలన తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం జరుగుతుందని అన్నారు. కిషన్ రెడ్డి గనుల శాఖ మంత్రి పదవి చేపట్టగానే తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం చేశారని విమర్శించారు. కేంద్ర బిజెపి కూటమి ప్రభుత్వం బొగ్గు గనుల వేలం పాటను ఆపకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సైదులు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎండి సయ్యద్ సుల్తాన్, సిపిఎం పార్టీ నాయకులు ఏ నిర్మల, సైదులు, హనుమంతు, జంగమ్మ, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి పేద ప్రజలకు అండగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ




తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 28: మాచారెడ్డి మండలం ఆరెపల్లి గ్రామానికి చేందిన టి. నర్సయ్య గారి కుమారుడు టి. నవదీప్ అనారోగ్యంతో బాధపడుతూ అపరేషన్ చేయవలసిందని చెప్పగానే వాళ్ల కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఉన్నందున కాంగ్రెస్ నాయకులను సంప్రదించగా వెంటనే మన ప్రియతమా నాయకుడు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ కి విషయం చెప్పడంతో షబ్బీర్ అలీ వెంటనే స్పందించి నిమ్స్ హాస్పిటల్ డాక్టర్ తో మాట్లాడి నవదీప్ గారికి ప్రభుత్వం తరపు నుండి చికిత్స నిమిత్తం 90,000/-రూపాయల ఎల్.ఓ.సి ఇవ్వడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ కి నవదీప్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాచారెడ్డి ఎంపీపీ నర్సింగరావు పాల్గొన్నారు.

## అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రామాయంపేట శాఖ ఆధ్వర్యంలో డీఈవో దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది.

**- ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బండారి ప్రశాంత్.**



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 28: ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బండారి ప్రశాంత్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలలో ఇలాంటి సమస్యలు తెలుసుకుని సమస్యలు ఉన్నాయని అన్నారు. పేద, మధ్యతరగతి గ్రామీణ విద్యార్థులు అనేకమంది ప్రభుత్వ పాఠశాలలో ఉన్నారని, పరిస్థితుల కు భయపడి వారి తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రైవేటు స్కూళ్లలో చదివించడానికి ముగ్గు చూపుతున్నారని, దీని ఆసరాగా చేసుకుని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు అధిక ఫీజులు వసూలు చేయడం జరుగుతుందన్నారు. ఫీజులు కట్టలేక విద్యార్థుల తల్లిదండ్రులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో పేద మధ్యతరగతి కుటుంబాలు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నాయని అన్నారు. వెంటనే విద్యాశాఖ మంత్రి నియామకం చేసి, గత ప్రభుత్వా తప్పిదాలను ఈ ప్రభుత్వం చేయకుండా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంపత్, భాను, అఖిల్, అక్షయ్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## శాలిపేటలో విద్యార్థులు తల్లిదండ్రులు రోడ్డుపై ఆందోళన



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 28: మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలం శాలిపేట గ్రామంలో విద్యార్థులు,తల్లిదండ్రులు ఆందోళన చేపట్టారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో టీచర్ల కొరత తీర్చాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులతో కలిసి తల్లిదండ్రులు రామాయంపేట గవ్వలపల్లి రహదారిపై రాస్తారోకో చేపట్టారు. రోడ్డుపై వంట వరకు నిర్వహించి నిరసన తెలుపుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు లేక గత సంవత్సరం చాలామంది విద్యార్థులు ఫెయిలయ్యారని, కేవలం ఇద్దరు మాత్రమే ఉపాధ్యాయులు ఉన్నారని తద్వారా ఈ సంవత్సరం కూడా ఉపాధ్యాయులు లేకపోతే విద్యార్థుల భవిష్యత్తు చెడిపోతుందని ఇప్పటికైనా అధికారులు స్పందించాలని వారు డిమాండ్ చేస్తూ గత రెండు గంటల రాస్తారోకో ధర్నా జరిగింది.

# డ్రై డే సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కలెక్టర్....



తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి: వనపర్తి జిల్లా వర్షాకాలంలో పరిసరాల్లో నిలువ నీరు ఉండకుండా శుభ్రం చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం డ్రై డే సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి వీపనగండ్ల, చిన్నంబావి మండలాల్లో పర్యటించి డ్రై డే నిర్వహణను పరిశీలించారు. ఉదయాన్నే విపన్గండ్ల మండలం గోవర్ధన గిరి, వీపన్ గండ్ల, చిన్నంబావి, అమ్మయిపల్లి గ్రామాల్లో పర్యటించారు. గ్రామాల్లో డ్రై డే సందర్భంగా ప్రజలకు ఎలాంటి అవగాహన కల్పిస్తున్నారు, పరిసరాలు ఎలా ఉన్నాయి అనే విషయాలు పరిశీలించారు. వర్షాకాలంలో పరిసరాలు, మిద్దెల మీద పాత టైర్లు, కుండలు, కొబ్బరి చిప్పలు, రోళ్ళు, బాటిల్ యొక్క మూతలు వంటి వాటిలో వర్షపు నీరు చేరడం వల్ల వాటిలో దోమలు గుడ్లు పెట్టి దోమల వ్యాప్తి శరవేగంగా జరుగుతుందన్నారు. దోమల వల్ల ప్రాణాంతక డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా వంటి వ్యాధులు వస్తాయని అందువల్ల నిలువ నీరు ఉండకుండా ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలన్నారు. డ్రై డే రోజున పంచాయతీ సెక్రెటరీ, అంగన్వాడి, ఆశ వర్కర్లను ప్రతి ఇంటికి వెళ్లి పరిసరాలు పరిశీలించడమే కాకుండా ప్రజలకు డ్రై డే, దోమల వ్యాప్తి ఎలా జరుగుతుందో వివరించాలన్నారు. కలెక్టర్ స్వయంగా ఇళ్ల పరిసరాలు పరిశీలించారు. పాత డబ్బాలు, కుండల్లో నిలువ ఉన్న నీటిని పడేయాల్సిందిగా ఆదేశించారు. పంచాయతీ సెక్రటరీలు, అంగన్వాడి, ఆశా వర్కర్లు ప్రజలకు డ్రై డే పై అవగాహన కల్పిస్తున్నార? ఇంటికి వచ్చి ఏమంటున్నారు అని ప్రజలతో ఆరా తీశారు. ప్రతి గ్రామ పంచాయతీ లో డ్రైనేజ్ నిర్వహణ, మిషన్ భగీరథ నీటి ట్యాంకుల నిర్వహణ, మల్టి పర్పస్ వర్కర్ ల హాజరు రిజిస్టరు (3) రిజిస్టర్లు తప్పకుండా పెట్టీ సక్రమంగా నిర్వహించాలని పంచాయతీ సెక్రటరీలను ఆదేశించారు. అనంతరం చిన్నంబావి మండలం తహాశీల్దార్ కార్యాలయంలో ధరణి ఫిర్యాదులను పరిశీలించారు. ధరణి ఫిర్యాదులు తహసిల్దార్ లాగిన్ లో వచ్చిన వాటిని ఎప్పటికప్పుడు సమగ్ర పరిశీలన జరిపి పరిష్కరించాలని తహసిల్దార్ ను ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాటశాల పనుల పరిశీలన చిన్నం బావి మండలం వెల్టూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు. విద్యార్థులకు తాగు నీటి కోలాయిలు, మరుగుదొడ్లు, తరగతి గదుల్లో లైట్లు, ఫ్యాన్ లు ఏర్పాటు చేయడం పై సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రాథమిక పాఠశాలలో ఇంకా కొనసాగుతున్న మరమ్మతు పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థులతో మిచ్చటించి వారి అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. మూడవ తరగతి ఇంగ్లిష్ మీడియా విద్యార్థులు కుడికలు, గుణింతాలు, చదవడం పై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు . విద్యార్థుల నమోదు శాతం పెంచాలని ఆదేశించారు. చిన్నం బావి మండలంలో గ్రోమోర్ రైతు సేవా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ గ్రమోర్ రైతు సేవా కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువుల స్టాక్ నిలువ, విత్తనాల నిలువ, ఇప్పటి వరకు అమ్మిన విత్తనాలు, ఎరువులు, మిగిలిఉన్న స్టాక్ ను పోస్ టెర్మిండ్ యంత్రం తో సరిచూసుకున్నారు. స్టాక్ సరిపోవడంతో సంతృప్తిని వ్యక్తం చేశారు. అదనపు కలెక్టర్ సంచిత గంగ్వార్, వీపన గండ్ల ప్రత్యేక అధికారి లక్ష్మప్ప, చిన్నం బావి తహసిల్దార్ ఇక్బాల్, ఎంపీడీఓ రమణ, పంచాయతీ సెక్రటరీ లు ప్రజాప్రతినిధులు కలెక్టర్ వెంట పాల్గొన్నారు.

## నేడు ఎంపీపీ ఆవుల భాగ్యలక్ష్మి గోపాల్ రెడ్డి అధ్యక్షతన మండల స్థాయి అధికారుల సమీక్ష సమావేశం



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 28: నేడు 29 -6 -2024 నాడు ఉదయం 11 గంటలకి స్థానిక ఎంపీపీ ఆవుల భాగ్యలక్ష్మి అధ్యక్షతన చిన్న శంకరంపేట మండల సర్వసభ్య సమావేశం జరుగుతుంది అని చెప్పారు. మండల స్థాయి అధికారుల సమీక్షా సమావేశం ఉంటుంది. ఇట్టి సమావేశానికి మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు హాజరుకానున్నారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా ఎంపీటీసీల కు సన్మాన కార్యక్రమం ఉంటుంది. కావున ఎంపీటీసీలు , జడ్పిటిసి అధికారులు, వాటి నాయకులు, కార్యకర్తలు అందరూ పెద్ద ఎత్తున అందరూ రేపు ఉదయం 11 గంటలకు మండల ఆఫీసు నందు జరిగే ఇట్టి కార్యక్రమానికి హాజరు కాగలరు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరం




తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి జూన్ 28: కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని సిహెచ్ సి సెంటర్లో శుక్రవారం నాడు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరం నిర్వహించినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఎస్ వి కిషన్ తెలిపారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ డాక్టర్ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరాన్ని నిర్వహించి 120 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 12 మందికి ఆపరేషన్ నిమిత్తం బోధన్ కు రెఫర్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. 25 మందికి దృష్టి లోపాలు గుర్తించి, 24 మందికి అద్దాలు అవసరం ఉన్నవని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ సిబ్బందితోపాటు లయన్స్ క్లబ్ సభ్యులు దన్నారపు సంతోష్ తదిరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ సభ్యుడు ఓవైస్ అసొద్దిన్ రద్దు చేయాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 28: 18 వ భారత పార్లమెంటు సభ్యుడుగా ప్రమాణ స్వీకారం చేసే సమయంలో జై పాలస్తీనా అని నినాదించిన హైదరాబాద్ లోక్సభ సభ్యుడు అసదుద్దీన్ ఓవైసీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని ఈరోజు పూడూరు మండల అధ్యక్షులు రాఘవేందర్ అన్న ఆధ్వర్యంలో చంగోముల్ పోలీస్ స్టేషన్లో అసదుద్దీన్ ఓవైసీ మీద కంప్లైంట్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు మెంబర్ మల్లేష్ పటేల్ మరియు జిల్లా నాయకులు ప్రసాద్ గౌడ్ మండల నాయకులు నర్సింహా సుభాన్ విఠల్ సత్యనారాయణ శ్రీహరి చారి బిజెపి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాలుగోన్నారు

## మంజీరా నదిలో దూకి మహిళా ఆత్మహత్య



తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి జూన్ 28: కామారెడ్డి జిల్లా పిట్లం మండలం బొల్లక్ పల్లి గ్రామ సమీపంలో గల మంజీరా నది బ్రిడ్జి పై నుండి మంజీరా నదిలోకి మహిళ దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు పిట్లం పోలీసులు తెలిపారు. మండలంలోని కారేగామ గ్రామానికి చెందిన సుగుణ (36) గురువారం సాయంత్రం బ్రిడ్జి పై నుండి దూకి ఆత్మహత్య చేసుకోవడం దృశ్యాన్ని అటుగా వెళుతున్న కొంతమంది గమనించి 100 నంబర్కు కాల్ చేయడంతో పోలీసులు చేరుకొని కేసును నమోదు చేసుకున్నారు. సుగుణ భర్త కొన్ని సంవత్సరాల క్రితం మృతి చెందడంతో కూతురు కుమారుడు తో కారే గామా గ్రామంలో నివసిస్తుంది. కుటుంబ పోషణ భారం కావడంతో మృతి చెందినట్లు గ్రామస్తుల ద్వారా తెలిసింది. పిట్లం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## బోనాల పండుగకు కోసం సౌకర్యాలు ఏర్పాటు చేయాలి



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూన్,28 : జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలో ఆషాఢమాసం సందర్భంగా ప్రతి ఏటా నిర్వహించే అమ్మ వారి బోనాల పండుగకు తగిన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కోరుతూ స్థానిక నాయకులు శుక్రవారం మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. పట్టణంలోని అమ్మ వారు, తాతమ్మ గుడి, పోచమ్మ ఆలయాల వద్ద పట్టణ ప్రజలు మొక్కులు చెల్లించుకుంటారని భక్తుల సౌకర్యార్థం తగిన ఏర్పాట్లు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మర్రిసహాదేవ్, ఎం.డి.షకీర్, కాంగ్రెస్ నాయకులు పిప్పెర రాజేష్ పాల్గొన్నారు.

# తెలంగాణ సర్పంచ్ ఎన్నికల్లో జనసేన పోటీ

ఏపీలో కూటమి ఘన విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయటంలో.. జనసేన పార్టీ గ్రాఫ్ ఒక్కసారిగా పెరిగిపోయింది. అటు ఏపీలోనే కాదు.. ఇటు తెలంగాణలోనూ ఈ విజయం తాలూకు ప్రభావం కనిపిస్తోంది. తెలంగాణలోనూ తమ పార్టీ బలోపేతానికి జనసైనికులు కృషి చేస్తున్నారు. తెలంగాణలోని పలు సమస్యలపై జనసేన తరపున పోరాటం చేయటమే కాకుండా.. రానున్న సర్పంచ్ ఎన్నికల్లోనూ పోటీ చేయాలని జనసైనికులు ఉవ్విళ్లూరుతున్నారు. జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. రేపు (జూన్ 29న) కొండగట్టులో పర్యటించనున్న నేపథ్యంలో.. హైదరాబాద్ జూబ్లీహిల్స్ ప్రశాసన్‌నగర్‌లో తెలంగాణ జనసేన ప్రచార కమిటీ ఛైర్మన్ ఆర్కే సాగర్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో.. పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు సాగర్. జనసేనాని పవన్ కళ్యాణ్.. రేపు కొండగట్టు ఆంజనేయ స్వామిని దర్శించుకోనున్నారు. ప్రస్తుతం వారాహి దీక్షలో ఉన్న పవన్ కళ్యాణ్.. స్వామివారికి ప్రత్యేకపూజలు నిర్వహించనున్నారు. పవన్ కళ్యాణ్ పర్యటనకు భారీ ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలంగాణ జనసేన నేతలు వివరించారు. రేపు ఉదయం 7 గంటలకు మాదాపూర్‌లోని తన నివాసం నుంచి కొండగట్టుకు పవన్ బయలుదేరుతారని వివరించారు. రోడ్డు మార్గం ద్వారానే పవన్ కళ్యాణ్ కొండగట్టుకు వెళ్తారని ఆర్కే సాగర్ తెలిపారు. పవన్ అభిమానులు, కార్యాకర్తలు పోలీసులకు అందరు సహరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## శ్రీనివాసానంద సరస్వతి సంచలన ప్రకటన

తిరుమలలోని విశాఖ శారదా పీఠం ఆక్రమణలను ఏపీ సాధు పరిషత్తు అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి పరిశీలించారు. "తిరుమలలో విశాఖ శారదా పీఠాన్ని వ్యాపార పీఠంగా మార్చేశారు. ఇక్కడ ఒక్కరికీ అన్నం పెట్టడం లేదు.. పూజలు చేయడం లేదు. 10వేల చదరపు గజాల్లో అక్రమ కట్టడాలు నిర్మించారు.

శారదా పీఠం ఆక్రమణలు కూల్చకపోతే ప్రాణ త్యాగానికైనా సిద్ధం"అని శ్రీనివాసానంద సరస్వతి హెచ్చరించారు.

## ఎల్ ఓ సి అందజేసిన ఆవుల రాజిరెడ్డి



తెలంగాణ కెరటం నర్సాపూర్ ఇంచార్జ్ జూన్ 28: మెదక్ జిల్లా నర్సాపూర్ లోనీ ఆవుల రాజి రెడ్డి క్యాంప్ కార్యాలయంలో వెల్దుర్తి మండలం జలాల్ పూర్ గ్రామానికి చెందిన బేబీ గాయత్రి అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, చికిత్స కోసం 60 వేల రూపాయలను ముఖ్యమంత్రి సహాయ నీది నుండి ఎల్ ఓ సి అందజేసిన పిసిసి ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్




తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 28: తెలంగాణ రాష్ట్ర శాసనసభ సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ ని కలిసి తేదీ : 30 -06 -2024 ఆదివారం న వికారాబాద్ జిల్లా, దోమ మండలం, బ్రాహ్మణపల్లి గ్రామంలో న జరగబోయే కార్యక్రమానికి, బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు ముఖ్య అతిథిగా ఆహ్వానించిన తెలంగాణ రాష్ట్ర దళిత సంఘం నాయకులు పి ఏ సి స్ చైర్మన్ గౌరవ కనకం మొగులయ్య , కులకచర్ల మండల దళిత యువశక్తి యువజన సంఘం అధ్యక్షులు పరిగి బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్ బ్రాహ్మణపల్లి గ్రామ అంబేద్కర్ సంఘం నాయకులు... లిశ్రీ రఘురాం, శ్రీ వెంకటయ్య,శ్రీ సాయిబాబు, శ్రీ లక్ష్మణ్, శ్రీ ఎల్లయ్య, శ్రీ నర్సింలు,శ్రీ వెంకటయ్య, శ్రీ ప్రభు, శ్రీ ఆనందం, శ్రీ నరహరి తదితరులు ఉన్నారు

## భవాని నర్సరీని పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియ



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 28: కామారెడ్డి పట్టణంలోని 18 వార్డులోని భవాని నర్సరీని పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియ మాట్లాడుతూ,భవాని నర్సరీని ఎలా ఉందో అడిగి తెలుసుకున్నారు మున్సిపల్ కార్మికులకు ఎప్పటికప్పుడు చెట్లకు నీళ్లు అందేలా చూడాలని మరియు చుట్టుపక్కల శుభ్రంగా ఉంచాలని మున్సిపల్ కార్మికులకు చెప్పడం జరిగింది, ఈ కార్యక్రమంలోని మున్సిపల్ కమిషనర్ సుజాత, వార్డ్ కౌన్సిలర్, మిర్జా ఆఫీస్ బేక్, పంబరి లత శీను, తేజపు మానస ప్రసాద్,మమత సాయి బాబా,అనుష ప్రసన్న,మరియు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందించాలి సమయ పాలన పాటించని దామరగిద్ద వైద్యురాలికి షోకాజ్ నోటీస్ జారీ చేసిన కలెక్టర్.



కెరటం నారాయణపేట ప్రతినిధి: పేద ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు వైద్య సిబ్బంది అందుబాటు ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శుక్రవారం దామరగిద్ద మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడుతూ వైద్య సేవల గురించి ఆరా తీశారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పులు జరిగేలా ఏఎన్ఎమ్ లు, ఆశా కార్యకర్తలు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి అవసరం అయ్యే మందులు, తదితర వాటిపై చర్చించారు. అయితే ఆస్పత్రికి ఆలస్యంగా వచ్చిన వైద్యురాలికి కలెక్టర్ షోకాజ్ నోటీస్ జారీ చేశారు

# ధరణి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

- ప్రజలకు నాణ్యమైన వైద్యం అందాలి.
- వైద్యాధికారుల సేవల గురించి రోగులతో ఆరా.
- పశువైద్యాధికారులు సమయపాలన పాటించాలి
- జిల్లాకలెక్టర్ రాహుల్ రాజ్ .



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 28: జిల్లాలో ధరణి లో పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం వెల్దుర్తి మండల తాహాసిల్దార్ కార్యాలయాన్ని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రాథమిక పశు వైద్య కేంద్రంలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధరణి దరఖాస్తుల పరిష్కరణ పురోగతిని కలెక్టర్ పరిశీలించి పరిష్కరించేందుకు తగు సూచనలు, సలహాలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక కార్యాచరణ అమలు చేసి వారం రోజుల్లో పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని ఆదేశించారు. ఆ మేరకు మండల తహసిల్దార్లు రోజువారీగా విభజించుకొని పరిష్కారం చేయాలని ఆదేశించారు.

అదనపు సమయం కేటాయించి పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించాలని సూచించారు. వెల్దుర్తి తహసీల్దార్ కార్యాలయంలో 100 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయన్నారు. వాటి పరిష్కార దిశగా సత్వరమే చర్యలు చేపట్టాలన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిశీలిస్తూ ప్రజలకు అందుబాటులో నాణ్యమైన వైద్యం అందించాలని మందుల కొరత లేకుండా చూడాలన్నారు. వైద్యాధికారులు ఎలా చూస్తున్నారు ఏ విధమైన మందులు ఇస్తున్నారు ఎలా సమయపాలన పాటిస్తున్నారు సదుపాయాలు ఎలా ఉన్నాయని రోగులను అడిగి తెలుసుకున్నారు. పలు రికార్డులు మందులను పరిశీలించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక పశు వైద్య కేంద్రం ను పరిశీలిస్తూ పశువులు రోగాల బారిన పడకుండా కాపాడాలని పశువైద్యాధికారులు సమయపాలన పాటించాలన్నారు. ప్రాథమిక పశు వైద్య కేంద్రంలో పలు రకాల మందులను పరిశీలించారు. పశువైద్యాధికారుల హాజర నమోదును పలు రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ తులసి రామ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధం

- మహిళా సాధికారత కేంద్రం కో ఆర్డినేటర్ వాసవి



దుబ్బాక:జూన్28,(తెలంగాణ కెరటం): గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధం: జిల్లా మహిళా సాధికారత కేంద్రం కో ఆర్డినేటర్ వాసవి. శుక్రవారం రోజున మిషన్ శక్తి – జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యం లో 100రోజుల అవగాహన – స్పెషల్ క్యాంపెయిన్ లో భాగంగా ఏరియా హాస్పిటల్, సిద్దిపేట జిల్లా దుబ్బాక లో నర్సుల కి, గర్భిణులకు గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధ చట్టం గురించి అవగాహన కల్పించడం జరిగింది. అలాగే ప్రస్తుతం తగ్గుతున్న ఆడపిల్లల పుట్టుక శాతాన్ని గురించి వివరిస్తూ ఆడ మగ అనే తేడా లేకుండా జెండర్ సమానత్వం తో పిల్లలని అన్ని రంగాల్లో ముందు వుండేలా ప్రోత్సహించాలని అన్నారు. పని ప్రదేశాల్లో లైంగిక వేదింపుల నిరోధక చట్టం గురించి అవగాహన కలిగించారు. మహిళలకి అందుబాటులో వున్న సఖి 181 సేవలు, పిల్లలకి అందుబాటులో వున్న 1098 హెల్ప్ లైన్ సేవల గురించి అందరూ అవగాహన పెంచుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరిన్డెంట్ హేమరాజ్ సింగ్ ,చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్,ఐసీడీఎస్ ప్రాజెక్టు దుబ్బాక , పోషన్ అభియాన్ జిల్లా కో ఆర్డినేటర్ ,బ్లాక్ కో ఆర్డినేటర్ శాంసన్,జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ లు లావణ్య,పద్మ, ఆర్థిక అక్షరాస్యత నిపుణులు నాగరాజు ,అంగన్వాడి సూపర్వైజర్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై మాజీ మంత్రి హరీష్ రావు గారు చేసిన ఆరోపణలు అర్థరహితం.

- వాస్తవాలు తెలుసుకొని మాట్లాడితే బాగుంటది హరీష్ రావు.
- డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూన్ 28): మాజీ మంత్రి హరీష్ రావు సీఎం రేవంత్ రెడ్డి పై చేసిన ఆరోపణలు అర్థరహితమని హరీష్ రావు రెడీమేడ్ రాజకీయ నాయకుడిగా మారాడని వాస్తవాలు తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందని మామా అల్లుడు ఇలాకలో సిద్దిపేట బి ఆర్ ఎస్ పార్టీ మూడవ స్థానానికి పోవడానికి గల కారణాలు ఏంటి అని బి ఆర్ ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి 400 కోట్లు పెట్టి ఓడిపోయాడని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆరోపించారు శుక్రవారం అచ్చంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ మామ అల్లుడు ఇలాకలో సిద్దిపేటలో బి అర్ ఎస్ పార్టీ మూడవ స్థానానికి పోవడానికి గల కారణం ఏంటి. అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ ఓట్లు అన్ని బిజెపికి వేపించిన ఘనత కేసీఆర్ కేటీఆర్ హరీష్ రావుకి దక్కిందని ఆరోపించారు. గురువారం ప్రెస్ మీట్ లో మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సొంత గ్రామంలో బీజేపీకి లీడ్ వచ్చిందని అర్ధరాత్రి అవాస్తవాలు మాట్లాడిన హరీష్ రావు ఇప్పటికైనా వాస్తవం తెలుసుకొని మాట్లాడాలని హితోపలికారు. వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో బూత్ నెంబర్ 15 కాంగ్రెస్ 694, బీజేపీ 103 ,16 కాంగ్రెస్ 527 బిజెపి 135 వాస్తవాలు తెలుసుకోకుండా ఎవరో చెప్తే మాటలు విని ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి సొంత గ్రామంలో బీజేపీకి లీడ్ వచ్చిందని సిగ్గుచేటని నువ్వు చేసినటువంటి వ్యాఖ్యాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. హరీష్ రావు రెడీమేడ్ గా వచ్చాడు ఎమ్మెల్యేగా గెలవడం ముందే మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశాడని అన్నారు. మా నాయకుడు ముఖ్యమంత్రి వర్యులు అంచలంచలుగా ఎదుగుతూ జడ్పిటిసి,ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే ఎంపీగా, ఇప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్నాడని, ఇలా కష్టపడి అంచలంచలుగా ఎదిగిన మా అభిమాన నేతపై ఇష్టాను రసంగా రాజకీయ లబ్దికోసం మాట్లాడితే చూసస్తా ఊరుకోం అని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి బిఆర్ఎస్ రెండు పార్టీలు ఏకమై తమను రక్షించుకోవడానికి బిఆర్ఎస్ పార్టీ ఓట్లన్నీ బిజెపికి వేపించిన ఘనత మీదని, గెలిచే స్థానాల్లో కూడా బలహీనమైన అభ్యర్థులను బరిలో దింపి బిజెపి పార్టీ గెలవాలని పరోక్షంగా కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అనంత రెడ్డి మంత్రి నాయక్ ,పార్టీ అధ్యక్షులు అనంతరెడ్డి వెంకట్రెడ్డి, హరి నారాయణ గౌడ్, పండిత్రావు, మాజీ ఎంపీపీ రామనాథం, ఇతర సీనియర్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# గాడిదల సంరక్షణ యూనిట్ ను సందర్శించిన జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారులు.



తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి జూన్ 28: చిగురుమామిడి మండల కేంద్రంలో ఉన్న గాడిదల సంరక్షణ యూనిట్ ను కరీంనగర్, సిద్దిపేట రెండు జిల్లాల జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారులు ఆచార్య,జయదేవ్ హార్యలు శుక్రవారం సందర్శించారు. నిర్వాహకులు వెంకటేష్,రామ్మోహన్ లను పెంపకం వాటి పోషణంపై పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. లీటర్ పాలకు 1000 నుండి 1500 రూపాయలు ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ ప్రోత్సాహం అందితే మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిఓ సునిత, డిపిఎంలు ప్రవీణ్, విద్యాసాగర్, ఏపిఎం లు శ్రీనివాస్, సంపత్, సీసీలు బిక్షపతి, సత్యనారాయణ, వెంకటమల్లు, సంపత్ కుమార్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిక



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి (జూన్ 28): బీఆర్ఎస్కు మరో షాక్.. కాంగ్రెస్ పార్టీలో చేరిన చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య.. ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి, ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ సమక్షంలో కాంగ్రెస్ లో చేరిక.. ఎమ్మెల్యే కాలె యాదయ్యకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రేవంత్ రెడ్డి.

## సమయ పాలన పాటించని దామరగిద్ద వైద్యురాలికి షోకాజ్ నోటీస్ జారీ చేసిన కలెక్టర్.



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి (జూన్28): పేద ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు వైద్య సిబ్బంది అందుబాటు ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శుక్రవారం దామరగిద్ద మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడుతూ వైద్య సేవల గురించి ఆరా తీశారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పులు జరిగేలా ఏఎన్ఎమ్ లు, ఆశా కార్యకర్తలు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి అవసరం అయ్యే మందులు, తదితర వాటిపై చర్చించారు. అయితే ఆస్పత్రికి ఆలస్యంగా వచ్చిన వైద్యురాలికి కలెక్టర్ షోకాజ్ నోటీస్ జారీ చేశారు.

## నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- దుబ్బాక నియోజికవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి



దుబ్బాక:జూన్28,(తెలంగాణ కెరటం): నిరుపేదలకు అండగా కాంగ్రెస్ పార్టీ నిలుస్తుందాని తోగుట ఎంపీపీ గాందరి లత నరేందర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని జప్తిలింగారెడ్డి పల్లి గ్రామనికి చెందిన కొదండా రేణుక ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదానికి గురి కాగా వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వ%శీ% తరుపున దుబ్బాక నియోజికవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి 2లక్షల 50వేల ఎల్ ఓసి ని మంజూరు చేయించారు. శుక్రవారం రోజున నిమ్స్ హాస్పిటల్ లొ ఎల్ ఓసిని అందజేశారు. ఎల్ ఓసి మంజూరు చేసిన జిల్లా ఇంచార్జ్ మంత్రి కొండ సురేఖ కు దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియెజికవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి కి కుటుంబ సభ్యలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ మాజీ సర్పంచ్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్ )మాజీ సర్పంచ్ సిలువెరీ రాంరెడ్డి. గడిలలక్ష్మారెడ్డి. యెల్ల .నీల ఆంజనేయులు కాడారి కుమార్.తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు జడ్జి వర ప్రసాద్ ను మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 28: కామారెడ్డి జిల్లా కోర్టు జడ్జి వరప్రసాద్ ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. జడ్జి వరప్రసాద్ కు మొక్కలు అందజేశారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి.

### – జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్




తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి జూన్ 28: చిగురుమామిడి మండల కేంద్రములోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని స్థానిక జడ్పీటీసీ సభ్యులు శుక్ర వారం రోజు పరిశీలించారు. పి. ఎచ్. సి డ్యూటీ డాక్టర్ తో సమావేశమై సబ్ సెంటర్లలో, గ్రామాల్లో
వైద్య సిబ్బంది సమయ పాలన పాటించేటట్లు చూడాలన్నారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ సభ్యులు మాట్లాడుతూ ఈ వర్ష కాల సీజన్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. విరోచనాలు, మలేరియా, డెంగి లాంటి విష జ్వరాలు సోకకుండా జాగ్రత్తతో వ్యవహారించాలన్నారు. దోమల నివారణకు మురికి కాలువలు, పరిసరాల పరిశుభ్రత పాటించడములో ప్రజలకు అందుబాటులో ఉంటూ తగు సూచనలివ్వాలన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్యం పరిస్థితుల పట్ల తగిన శ్రద్ధ వహించాలన్నారు. గ్రామాల్లో మంచి నీటి ట్యాంక్ లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయడం, బ్లీచింగ్ పౌడర్ కలపడం తరుచు చేపట్టాలన్నారు. ప్రజలందరు త్రాగు నీరు కలుషితం కాకుండా చూడాలనీ, నిత్యం కాచి చల్లార్చిన నీళ్ల మాత్రమే తాగాలని సూచించారు. వ్యక్తిగత మరియు పరిసరాల పరిశుభ్రతతోనే రోగాలు రాకుండా నివారించగలమని, ఇది ప్రజలందరి సామాజిక భాద్యత అన్నారు. ప్రభుత్వ దవాఖానలో 55 రకాల రోగ నిర్ధారణ పరీక్షలు చేస్తారని, ప్రజలు ప్రయివేట్ ఆసుపత్రులకు వెళ్లి డబ్బులు వృధా చేసుకోరాదన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వెంట మాజీ ఎంపీటీసీలు ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి, చీల లక్ష్మా రెడ్డి, పోటు మల్లారెడ్డి వైద్యాధికారిణి డా. మాధురి, డా. అప్సానా, ఫార్మసిస్ట్ బి రామేశ్వరం, స్టాఫ్ నర్సు కే. భారతి తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలో ముంచింది.

తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 28: గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలో నిట్టేసింది దీనికి మూల కారణం ఎమ్మెల్యే హరీష్ రావు మరి మొన్న జరిగిన ఎంపీ ఎలక్షన్లలో హరీష్ రావు మెదక్ నుండి పోటీ చేయకుండా ఒక డబ్బున్న వ్యక్తిని తెర ముందుకు తీసుకొచ్చి ఎంపీగా పోటీ పెంచడం జరిగింది మరి హరీష్ రావు కి సూటి ప్రశ్న ఏమిటంటే మీరు ఎందుకు డబ్బులకు కక్కుర్తి పడి మెదక్ ఎంపీగా ఒక ఎవరు గుర్తుపట్టని వ్యక్తిని తీసుకువచ్చి ఎంపీగా పోటీ చేయించారు. మరి మీరు ఎందుకు స్వయంగా చేయలేదు అని మా యొక్క ప్రశ్న మీరు బిజెపితో కుమ్మక్కై డబ్బులకు ఆశపడి. ఈ విధంగా పోటీ నుంచి తప్పుకున్నారు మరి సికింద్రాబాద్లో చూస్తే పద్మారావును ఎందుకు పోటీ చేయించారు మరి మీరు ఎందుకు మెదక్ నుండి పోటీ చేయలేదని మేము సూటిగా ప్రశ్నిస్తున్నాం మరి దీన్ని బట్టి చూస్తే మీరు బిజెపితో చేతులు కలిపి పరోక్షంగా బిజెపి అభ్యర్థి గెలిచే విధంగా పనిచేశారని మేము ఆరోపణ చేస్తున్నాం కావునా మీరు దీనికి ఖచ్చితమైన సమాధానం ఇవ్వాలని మేము కాంగ్రెస్ పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నాం అలాగే ఇంకో విషయం ఏమిటంటే ఇప్పుడు మొత్తం మెదక్ ఎంపీ నియోజకవర్గాలు ఏడు లో ఒక్క మెదక్ ఎమ్మెల్యే గా రోహిత్ రావు ఉన్నారు. కాబట్టి అతనికి మంత్రి పదవి ఇచ్చి మెదక్ అభివృద్ధిని శరవేగంగా నడిపించాలని కోరుతున్నాం ఇప్పుడు టిఆర్ఎస్ పరిస్థితి ఓడిపోయిన రేసుగుర్రంలా మారింది చనిపోయే ముందు వ్యక్తిని మెంటిలేషన్ పైన



ఎలా ఉంచుతారో అలాంటి పరిస్థితి టిఆర్ఎస్ పార్టీకి ఈరోజు నెలకొంది కావున మా డైనమిక్ యువ ఎమ్మెల్యే రోహిత్ రావుకి మంత్రి పదవి కావాలని.బిసి ముద్దు బిడ్డా నీలం మదు ముదిరాజ్ గారిని మంత్రి పదవి ఈచీ మెదక్ నియోజక వర్గ అభివృద్ధి చేస్తారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుతున్నాం. అని టిపిసిసి రాష్ట్రాన్నికార పరిధి పల్లె రామచందర్ గౌడ్ ఆరోపించారుఈ యొక్క కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లె రామచంద్ర గౌడ్, మెదక్ నియోజకవర్గం ప్రెసిడెంట్ సేవాదళ్ జహీరుద్దీన్, కొనా పూర్ సొసైటీ డైరెక్టర్ సిద్ధిరాములు, తదితరులు పాల్గొన్నారు.

## జైలు నుండి ఏడుగురు విడుదల.

తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 28: మెదక్ లో గోరక్షణ విషయంలో అన్యాయంగా జైలుకు వెళ్లి వచ్చిన గోరక్షకులు బీజేవైఎం మెదక్ జిల్లా అధ్యక్షుడు సతీష్ పటేల్ ని మెదక్ టౌన్ బీజేవైఎం నాయకుడు బబ్లు ని గాయపడిన అరుణ్ ని బీజేవైెం జిల్లా అధికార ప్రతినిధి నర్సింగ్ ని కలిసి బీజేవైెం నాయకులకి రాష్ట్రపార్టీ మద్దతుగా ఉంటుందని బీజేవైెం రాష్ట్ర అధ్యక్షుడు సెవెళ్ల మహేందర్ హామీ ఇవ్వడం జరిగింది.




## ఉద్యోగులకు పదవీ విరమణ తప్పదు.

### – ఉన్నప్పుడు మంచి గుర్తింపు తెచ్చుకోవాలి.




తెలంగాణ కెరటం :రాయపోల్ ప్రతినిధి: జూన్ 28: ఉద్యోగులకు పదవి విరమణ తప్పదని ఉమ్మడి మండల విద్యాధికారి నర్సమ్మ అన్నారు. శుక్రవారం రాయపోల్ మండలం రామ్ సాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు వేస్తున్న బయాలజీ ఉపాధ్యాయులు పడాల కిషన్ పదవీ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ రామ్ సాగర్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ పదవీ విరమణ చేస్తున్న పడాల కిషన్ విద్యార్థులకు బోధించిన పాఠాలతో పాటు ఆయన విద్యార్థులకు అందించిన పలు సూచనలు పరీక్షలు ఎంతో విద్యార్థులకు ఉపయోగపడ్డాయని ఆమె గుర్తు చేశారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తుందని. అనుభవం కలిగిన ప్రభుత్వ ఉపాధ్యాయులు పాఠశాలలో పనిచేస్తున్నారని ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చేరి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆమె పేర్కొన్నారు. పేద విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో ఎంతో వరంగా మారాయని. ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం ఉచిత పాఠాలు దుస్తులు అందించి వారిని ఉత్తమ విద్యార్థులు తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు. మండలానికి. జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆమె పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రామ్ సాగర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి. వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు. ఉపాధ్యాయులు. విద్యార్థులు తదితరు పాల్గొన్నారు

## ప్రజా ప్రతినిధులు ఎప్పటికీ ప్రజా సేవకులు

### – 119 నియోజకవర్గాల్లో వనపర్తిని ముందంజలో నిలిపేందుకే ప్రత్యేక దృష్టి

### – సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులను సన్మానించిన ఎమ్మెల్యే

తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి: పదవీకాలం తాత్కాలికమని ప్రజా ప్రతినిధిగా ఒక్కసారి ఎన్నికైతే సమాజంలో ఎప్పటికీ ప్రజా సేవకుల గానే మిగిలిపోతామని ఎక్కడ ఎవరు అసంతృప్తి చెందకుండా ప్రజాక్షేత్రంలో ప్రజాసేవను చేస్తూనే ఉండాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు శనివారం పెద్దమందడి మండలం సర్వసభ్య సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే శాఖలపై అధికారులతో సమీక్షించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయ అధికారులు అప్రమత్తంగా పనిచేయాలని సాగు చేసిన పంటలను పక్కాగా నమోదు చేయించాలని సాగుచేసిన ప్రతి రైతు ప్రభుత్వం తరపున లబ్ధి పొందేలా చూడాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు గత ప్రభుత్వం మిషన్ భగీరథ పేరున ప్రజాధనం వృధా చేసింది తప్ప ప్రజలకు తాగునీటి సమస్యలు తీర్చలేదని నేడు నియోజకవర్గంలో కేవలం తాగునీటి సమస్యలు పరిష్కరించేందుకే 3కోట్ల 60 లక్షలు ప్రత్యేకంగా కేటాయించామని అధికారులు తాగునీటివరంగా ఉన్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని ఆయన సూచించారు బి సమస్యలను పరిష్కరించి రైతులకు అత్యవసరమైన సేవలపట్ల విద్యుత్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు సీజనల్ వ్యాధులపై వైద్యాధికారులు ప్రత్యేక దృష్టి సారించి ఎప్పటికప్పుడు గ్రామాల్లో పర్యవేక్షిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని సీజనల్ వ్యాధులను సంక్రమించకుండా తగు చర్యలు చేపట్టాలని వైద్యాధికారులకు ఎమ్మెల్యే సూచించారు. పంచాయతీరాజ్ శాఖ పరంగా నియోజకవర్గం లోని అన్ని గ్రామాలపై దృష్టి సారించి గుర్తించి బాగు చేయించాలని ఎమ్మెల్యే సూచించారు గ్రామాల్లో పనిచేసే శానిటేషన్ వర్కర్లకు వేతనాలు క్రమం తప్పకుండా అందించాలని ఎక్కడ జాప్యం రాకుండా చూసుకోవాలని ఆయన



ఆదేశించారు పార్టీలకతీతంగా పనిచేసే నియోజకవర్గం ను అన్ని రంగాలలో ముందు ఉంచాలని ఎమ్మెల్యే సూచించారు పదవీకాలం ముగుస్తున్న సందర్భంగా ఎంపీటీసీలకు చేపట్టిన సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని శాలువాలు పూలమాలలతో వారిని సన్మానించారు కార్యక్రమంలో పెద్దమందడి ఎంపిపి రఘు ప్రసాద్, జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, జడ్పీటీసీ రఘుపతి రెడ్డి, వైస్ ఎంపీపీ భారతి ఎంపీడీవో సద్గుణ, సింగిల్ విండో అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు ప్రజాప్రతిని అధికారులు తదితరులు పాల్గొన్నారు

## మోర్తాడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ




తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి జూన్ 28 : నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా సరఫరా చేసిన పాఠ్యపుస్తకాలను విద్యార్థిని విద్యార్థులకు, ముఖ్య అతిథిగా విచ్చేసిన డి.ఐ.ఈ.ఓ. రవికుమార్ ఉచిత పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డి.ఐ.ఈ.ఓ రవికుమార్ మాట్లాడుతూప్రభుత్వ కళాశాలల్లోనే ప్రైవేటుకు దీటుగా విద్యాబోధన జరుగుతుందని ఆయన అన్నారు. జిల్లాలోని ఎక్కడ లేనివిధంగా మోర్తాడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెరుగైన విద్యాబోధన అధ్యాపకుల బృందం బోధించడం వల్ల అత్యుత్తమ ఫలితాలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనే విద్యార్థులు సాధిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ కళాశాలలో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. తల్లిదండ్రులు సైతం తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి ఉన్నత స్థాయి కి చేరేలా తల్లిదండ్రులు సైతం కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గంగాధర్, అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బీర్ల అయిలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలి

తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి జూన్ 28: ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యకు మంత్రి పదవి దక్కాలని రావాలని కోరుతూ శుక్రవారం యాదగిరిగుట్ట లక్ష్మీ నర్సింహా స్వామి పాదాల చెంత నుండి చేర్యాల మీదుగా కొమురవేల్లి మల్లికార్జున స్వామి దేవాలయం వరకు పాదయాత్ర చేశారు. వారికి కురుమ సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి అందె నాని బాబు, డివిజన్ నాయకుడు బండారి కనకయ్య లు ఘన స్వాగతం పలికారు. అనంతరం మల్లికార్జున స్వామిని దర్శించుకుని ముడుపు కట్టి నూట ఒక్క కొబ్బరి కాయలు కొట్టి మల్లన్న స్వామిని వేడుకున్నారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ.. సామాన్య గొర్రెల కాపరి కురుమ కులంలో పుట్టిన బీర్ల అయిలన్న ఆలేరు నియోజకవర్గమే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా



పేద ప్రజలకు ఏ సమస్య వచ్చినా ముందుండి ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్నారని, పేద మధ్యతరగతి ప్రజలకు, కురుమ సామాజిక వర్గానికి న్యాయం జరుగాలంటే బీర్ల ఐలన్నకు మంత్రి మండలిలో అవకాశం కల్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో బండి అశోక్, గుండు నర్సింహా గౌడ్, కౌకుట్ల బాల్ రెడ్డి, కూరగాయల కృష్ణ, పచ్చిమడ్ల మనోజ్, పసుల శ్రీనివాస్, సుగుడు వెంకట్ రెడ్డి, ఆవుల జహంగీర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికుల రవాణా సంబంధిత పరిష్కారానికి



(తెలంగాణ కెరటం) ఘట్ కేసర్ ప్రతినిధి / జూన్ 28 : ప్రయాణికుల రవాణా సంబంధిత సమస్యల పరిష్కారానికి గాను డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆర్టీసీ చెంగిచెర్ల డిపో మేనేజర్ కే. కవిత తెలిపారు. ఆర్టీసీ చెంగిచెర్ల డిపో పరిధిలోని ఆయా రూట్లకు సంబంధించి ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలిపేందుకుగాను నిర్వహించే డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని ప్రయాణికులు వినియోగించుకోవాలని కోరారు. శనివారం సాయంత్రం 3.00 గంటల నుండి 4.00 గంటల వరకు ప్రయాణికులు డిపో మేనేజర్ 78930 88433, అసిస్టెంట్ మేనేజర్ 91105 05820, లకు కాల్ చేయగలరని ఆమె కోరారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు వినియోగించుకోవాలని సూచించారు ప్రయాణికుల ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యాన్ని కల్పించడమే లక్ష్యంగా సంస్థ కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## పాపికొండల విహారయాత్రకు బ్రేక్

ఏపీ వాతావరణ శాఖ తుఫాను హెచ్చరికల నేపథ్యంలో పాపికొండల విహారయాత్రను నిలిపివేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. నాలుగు రోజుల పాటు యాత్రను నిలిపివేస్తున్నామన్నారు.

ఆ తర్వాత పరిస్థితులను బట్టి నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. తూర్పు కనుమల్లోని దట్టమైన అడవితో కూడిన ఈ పాపికొండల పర్వత శ్రేణి అందాలు ఆకట్టుకుంటాయి. గోదావరిపై లాంచీ ప్రయాణం, జలపాతాలు, గ్రామీణ వాతావరణం పర్యాటకులను ప్రత్యేకంగా ఆకట్టుకుంటుంది.

## నీతా అంబానీ కొన్న చీరల స్పెషల్ ఏంటి?

కుమారుడు అనంత అంబానీ పెళ్లి కోసం నీతా అంబానీ వారణాసిలో పేరుగాంచిన లక్క బుటీ బనారసీ చీరలను భారీగా కొనుగోలు చేశారు. ఈ చీరల చరిత్ర అనేక శతాబ్దాల నాటిది. ఈ చీరలు సాంప్రదాయకంగా స్వచ్ఛమైన పట్టు దారాలను ఉపయోగించి చేతిలో నేసినవి. ఈ డిజైన్లు కంటికి చాలా



ఆహ్లాదకరంగా ఉండే క్లిష్టమైన పూల నమూనా, ఆకులను కలిగి ఉంటాయి.

## టాస్క్ ఫోర్స్, నారాయణపేట పోలీసుల దాడులలో 16,368/ రూపాయల విలువ గల ప్రభుత్వ నిషేధిత గుట్కాల పట్టివేత

తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి: నారాయణపేట జిల్లా కేంద్రంలో అశోక్ నగర్ కి చెందిన యూసుఫ్ తాజ్ అనే వ్యక్తికి చెందిన కిరాణా షాప్ లో పక్క సమాచారం టాస్క్ ఫోర్స్ నారాయణపేట పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి 16,368/- రూపాయల విలువగల ప్రభుత్వ నిషేధిత అంబర్ జర్దా, గుట్కా ప్యాకెట్లను పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తరలించి యూసుఫ్ తాజ్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గారెంటీలను పక్కాగా అమలు చేస్తుంది

**- ఆగస్టు 15 లోపు రైతు రుణమాఫీ చేస్తాం**

**- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి**



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి జూన్ 28: నిజామాబాద్ జిల్లా కమ్మర్ పల్లి మండల కేంద్రంలోనీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంకేట్ రవి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీల పైన చిత్తశుద్ధితో ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 3 నెలలు ఎన్నికల కోడ్ వల్ల కార్యక్రమాలు ఆలస్యం అయ్యాయని,కానీ అందులో ఎన్నికల కోడ్ కంటే ముందే ప్రభుత్వం ఏర్పడ్డ మూడు నెలల్లోనే 6 గ్యారంటీలో నాలుగు గ్యారంటిలను కాంగ్రెస్ పార్టీ అమలు చేసిందని, అందులో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఆరోగ్యశ్రీ 10 లక్షల వరకు పెంచడం ,500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్ అందించడం లాంటి నాలుగు గ్యారంటీలను అమలు చేసిందని మానాల మోహన్ రెడ్డి తెలిపారు ఈ విషయాన్ని బిజెపి బిఆర్ఎస్ నాయకులు గమనించాలని ఆయన తెలిపారు. అదేవిధంగా వరంగల్ డిక్లరేషన్ లో తెలిపిన విధంగా రెండు లక్షల వరకు రైతు రుణమాఫీ పథకాన్ని కూడా ఆగస్టు 15వ తేదీ వరకు అమలు చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలపడం జరిగిందని, అందులో భాగంగానే జులై 1 నుండి ఆగస్టు 15 వరకు రైతు రుణమాఫీ చేయడానికి పూర్తి ప్రాణాలిక అధికార యంత్రాంగం తయారు చేస్తుందని మానాల మోహన్ రెడ్డి అన్నారు . కాంగ్రెస్ పార్టీ రైతు రుణమాఫీ చేయలేదని బి ఆర్ ఎస్ నాయకులు గ్రామ సింహాలుగా అరుస్తున్నారని ,10 సంవత్సరాలుగా కేంద్రంలో బిజెపి గత పది సంవత్సరాలలో రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి ఇచ్చిన హామీలన్నింటిని తుంగలో తొక్కి ఇప్పుడు కాంగ్రెస్ పార్టీపై మాట్లాడడం చూస్తుంటే బిజెపి బిఆర్ఎస్ నాయకులను గ్రామ సింహాలతో పోల్చడం సరైనదేనని ఆయన అన్నారు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పేద కుటుంబాలకు 15 లక్షల రూపాయలు ఇస్తామని ,సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ప్రధాన ఎజెండాగా హామీలు ఇచ్చి అధికారం వచ్చిన తర్వాత కనీసం వాటి అమలుకు ప్రాణాలిక కూడా చేయలేదని, అదేవిధంగా రాష్ట్రంలో గతంలో బిఆర్ఎస్ డబుల్ బెడ్ రూమ్ ఇస్తామని, దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తామని ,ఇంటికొక ఉద్యోగమని చెప్పి ఇచ్చిన హామీలను అమలు చేయలేదని వారు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీపై మాట్లాడుతున్నారని దీనిని ప్రజలు పూర్తిగా గమనిస్తున్నారని మానాల మోహన్ రెడ్డి అన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా పార్లమెంట్ ఎన్నికల్లో గ్రామాల్లో బిఆర్ఎస్ బిజెపి కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారని బిజెపి ఒకటేనని బయటపడిందని ఆయన అన్నారు. అదేవిధంగా ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే దీక్షకు కూర్చుంటానని మాట్లాడుతున్నాడని కానీ రాకేష్ రెడ్డి ముందు వెళ్లి కేంద్రంలో ఉన్న మోడీతో మాట్లాడాలని దేశ సంపద అందరికీ సంబంధించింది కానీ గుజరాత్ రాష్ట్రానికి సంబంధించింది కాదని తెలంగాణ రాష్ట్రానికి కావలసిన నిధులను ఇవ్వాల్సిందిగా రాకేష్ రెడ్డి మోడీతో మాట్లాడాలని మానాల మోహన్ రెడ్డి సూచించారు.రాకేష్ రెడ్డి తన స్థాయిని మరిచి రేవంత్ రెడ్డి పై విమర్శలు చేస్తున్నాడని వ్యక్తిగత ఎజెండాతో ఆర్మూర్ నియోజకవర్గం లో పనిచేస్తానని ఎన్నికల్లో ఆర్మూర్ ప్రజలకు చెప్పి ఎమ్మెల్యేగా గెలిచిన రాకేష్ రెడ్డి ఆరు నెలలు గడుస్తున్న ఎందుకు ఒక్క అభివృద్ధి పని కూడా చేయడం లేదని మానాల మోహన్ రెడ్డి ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ఆకాశం లాంటివారని రాకేష్ రెడ్డి రేవంత్ రెడ్డి గారిపై విమర్శలు చేస్తే ఆకాశం పై ఉమ్మివేసినట్టు అని అది నీపైనే పడుతుంది కావున మాట్లాడే ముందు ఆచితూచి మాట్లాడాలని రాకేష్ రెడ్డికి మానాల మోహన్ రెడ్డి హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని రాష్ట్రంలో రైతు రాజ్యం తీసుకువస్తామని ఆగస్టు 15 లోపు రైతు రుణమాఫీ చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కమ్మర్ పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు రవి, జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు వేణు రాజ్,జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి శ్రీనివాస్,కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు బొనగిరి భాస్కర్,టౌన్ అధ్యక్షులు నిమ్మ రాజేంద్ర ప్రసాద్, కో ఆప్షన్ మెంబర్ పాషా,మాజీ సర్పంచ్ రమేష్ రెడ్డి,మాజీ సొసైటీ చైర్మన్ సినోళ్ళ రెడ్డి, ప్రదీప్,వేములవాడ జగదీష్, రంజిత్, శైలెందర్, రవి, రాజు, ప్రతాప్, సుంకరి గంగాధర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బిజెపి ప్రభుత్వం బొగ్గు గనుల వేలం ఆపాలి

**- సింగరేణికి నేరుగా కేటాయించాలి సిపిఎం డిమాండ్**



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 28: పరిగి : మంచిర్యాల జిల్లా శ్రావణపల్లి బొగ్గు బ్లాక్ లను కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రైవేట్ సంస్థలకు వేలంపాటలో కట్టబెట్టడాన్ని వెంటనే ఆపాలని నేడు సిపిఎం ఆధ్వర్యంలో పరిగి పట్టణంలోని బస్టాండ్ దగ్గర నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం .వెంకటయ్య, మాట్లాడుతూ.. కేంద్ర బిజెపి ప్రభుత్వం మంచిర్యాల జిల్లాలోని బొగ్గు బ్లాక్ లను ప్రైవేట్ సంస్థలకు వేలం వేస్తున్నది. సింగరేణి కంపెనీ కూడా ప్రైవేటు సంస్థలతో వేలం పాటలో పోటీ పడాలని నిర్ణయించింది. తెలంగాణలో సింగరేణి కాలరీస్ బొగ్గు గనుల తవ్వకం కోసమే స్థాపించిన ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి. సహజంగానే సింగరేణి సంస్థ బొగ్గు తవ్వాలి. కానీ వేలంపాట ద్వారా ప్రవేటు సంస్థలకు అవకాశం ఇస్తున్నది. ఇప్పటికే నాలుగు బ్లాకులను గత బీఆర్ఎస్ పాలనలో మోడీ ప్రభుత్వం ప్రవేటు సంస్థలకు అప్పగించింది. మన రాష్ట్రము నుండి బొగ్గు గనుల కంపెనీ, బొగ్గు గనుల శాఖ మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి హైదరాబాదు కేంద్రంగానే వేలంపాట ప్రక్రియను ప్రారంభించడం అన్యాయం. పైగా సింగరేణి ప్రైవేటీకరించబోమని కిషన్ రెడ్డి బుకాయించారు. దేశవ్యాప్తంగా 61 బొగ్గు బ్లాక్ లను ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వడానికి వేలం వేశారు. క్రమంగా సింగరేణి సంస్థ బలహీన పడి దానిమీద ఆధారపడినటువంటి కార్మికులు,ప్రజలు బొగ్గుగని కార్మికులు అన్యాయం చేస్తున్నారని అన్నారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం 10 సంవత్సరాలలో దేశంలోని ఎల్ఐసి, రైల్వే,బ్యాంకింగ్,ఎయిర్పోర్ట్, విశాఖ స్టీల్,వంటి అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేయడం బిజెపి అసలు స్వరూపం బయటపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు బుస్స చంద్రయ్య , ప్రజా సంఘాల నాయకులు స్ సి ,స్ టీ ,బీసీ , మైనారిటీ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు కె. చంద్రయ్య,ల్ హె పి స్ జిల్లా అధ్యక్షులు గోవింద్ నాయక్,సిపిఎం నాయకులు హబీబ్, సత్యయ్య, శేఖర్, సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

# పదవి విరమణ మహోత్సవ కార్యక్రమం



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూన్,28 : ఎంతో మంది విద్యార్థులకు విద్యను నేర్పిన ఉపాధ్యాయులకు పదవీ విరమణ అనేది చిన్న విరామమే అని కోరుట్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మద్దికుంట భూమయ్య పేర్కొన్నారు. శనివారం కోరుట్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు మద్దికుంట భూమయ్య పదవీ విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మద్దికుంట భూమయ్య పదవీ విరమణ సందర్భంగా శాలువాలతో సత్కరించి పుష్పగుచ్చాన్ని అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మద్దికుంట భూమయ్య మాట్లాడుతూ తాను చిన్నతనం నుండే ఒక ఉపాధ్యాయుడిగా పనిచేయాలని ఆ దిశగా విద్యను నేర్చుకొని ఉపాధ్యాయుడిగా కొలువు సాధించాలని తెలిపారు. ఎన్నో పాఠశాలల్లో ఎందరో మంది విద్యార్థులకు విద్యాతో పాటు క్రమశిక్షణ నేర్పి ఎంతో మంది విద్యార్థులని లాయర్లుగా, టీచర్లుగా, పోలీసు అధికారులుగా, తీర్చిదిద్దడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని అంతటి ఆనందం ఏ ఉద్యోగం చేసినా కలగకపోవునని ఒక గొప్ప ఉద్యోగం ఉపాధ్యాయుడి ఉద్యోగమని కొనియాడారు. జన్మనిచ్చిన తల్లిని చదువు నేర్పిన గురువుని ఎప్పటికీ మరువబోమని మంచి హోదాలో ఉన్న విద్యార్థులు చెబుతుంటే కన్నీరు వచ్చేదని విద్యార్థులతో పంచుకున్నారు. ఇంతటి కష్టం ఉన్నా సరే విద్యను మర్చిపోకూడదని విద్య నేర్చుకున్న వాడు వంద మంది బలవంతులతో ఒక్కడు సమానమని విద్యార్థులకు తెలిపారు. వీడ్కోలు పార్టీకి విచ్చేసిన పెద్దలకి విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. మంచి మనిషిగా మంచి ఉపాధ్యాయుడిగా తమలో ఒక్కడిగా ప్రధానోపాధ్యాయులు ఉన్నారని పొరపాట్లు చేయని ఉపాధ్యాయులు ఉండరు క్రమశిక్షణ లేని విద్యార్థులు ఉండరు అలాంటి పాఠశాలని తీర్చిదిద్ది పదవీ విరమణ తో ప్రధానోపాధ్యాయులు వెళ్లడం బాధాకరంగా ఉందని తోటి ఉపాధ్యాయ బృందం ప్రధానోపాధ్యాయుడు మద్దికుంట భూమయ్యను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, భానుమూర్తి, కృష్ణమోహన్, రాజేందర్, యూసుఫ్ అలీ, రమేష్, కిషన్, సైపోద్దీన్, కృష్ణమాచారి, శోభారాణి, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ ఉద్యోగం మహోన్నతమైనది ఎస్పి శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్








తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి: పదవీ విరమణ పొందుతున్న అధికారులు అదనపు ఎస్పి నాగేంద్రుడు, కంట్రోల్ రూమ్ ఎస్సై. వేమన్న ని ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందించిన జిల్లా ఎస్పి. ప్రజలతో మమేకం అవుతూ పోలీసుల గౌరవం పెరిగేలా సమజాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి. అందరికి స్ఫూర్తివంతంగా నిలవాలని సూచన. ఉద్యోగికి పదవి విరమణ అనివార్యం శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలి. నారాయణపేట: పోలీస్ శాఖలో తేది:30.06.2024 నాడు పదవి విరమణ పొందుతున్న అదనపు ఎస్పీ నాగేంద్రుడు గారిని, కంట్రోల్ రూమ్ ఎస్సై వేమన్న లని జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ , పోలీసు అధికారులు, సిబ్బంది పూలమాలలతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను అందించారు. అదనపు ఎస్పి నాగేంద్రుడు 1992 బ్యాచ్ గా సెలెక్ట్ అయి వివిధ హోదాలో వివిధ జిల్లాలలో 32 సంవత్సరాల, 8 నెలల సర్వీస్ పూర్తి చేసుకుని ఈరోజు పదవి విరమణ పొందుతున్నారు. కంట్రోల్ రూమ్ ఎస్సై వేమన్న 1984 బ్యాచ్ కానిస్టేబుల్ గా సెలెక్ట్ అయి వివిధ హోదాలో పదవులు పొంది 9 పోలీస్ స్టేషన్లో 41 సంవత్సరాల 05 నెలలు పనిచేసి నేడు ఎస్సైగా పదవి విరమణ పొందుతున్నారు. ఈ సందర్భంగా రిటైర్డ్ పొందుతున్న అధికారులు తమ సర్వీసు కాలంలో పనిచేసిన విధానాన్ని గుర్తు చేసుకొని, పోలీసు ఉద్యోగం ద్వారా ప్రజలకు సేవలు అందించడం జీవితంలో అత్యున్నత ఆనందాన్ని ఇస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా లిజిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ లి మాట్లాడుతూ... సమాజంలో ఎన్ని సమస్యలు ఎదురైనా వాటిని పరిష్కరిస్తూ శాంతియుత వాతావరణంలో ప్రజలు జీవించే విధంగా సేవలందించే అవకాశం పోలీస్ ఉద్యోగం ద్వారా లభిస్తుందని, పోలీస్ ఉద్యోగం ఎంతో ఉన్నతమైనదని పదవీ విరమణ తర్వాత ప్రజలలో పోలీసుల గౌరవం పెరిగే విధంగా వారితో మమేకం కావాలని ఎస్పీ సూచించారు. విధి నిర్వహణలో ఎన్నో ఆటుపోట్లు, ఇబ్బందులు ఎదురైనా రాత్రి, పగలు నిత్యం ప్రజల కోసం పని చేయడంలో కలిగే సంతృప్తి అలాంటి వాటన్నింటిని మర్చిపోయేలా చేస్తుందని, పోలీస్ ఉద్యోగం లభించడం గర్వకారణమని అన్నారు. సమాజంలో తోటివారితో పాటు భావి తరాలకు స్ఫూర్తివంతంగా నిలిచే విధంగా ముందుకు సాగుతూ పోలీసుల గౌరవాన్ని మరింత పెంచాలని ఎస్పీ. అన్నారు. పోలీస్ శాఖలో వివిధ హోదాలలో పని చేస్తూ ప్రజలకు సమర్థవంతంగా సేవలందిస్తూ ప్రజా మన్ననలు అందుకోవడం ద్వారా కలిగే సంతృప్తి ఎంతో ఆనందాన్ని ఇస్తుందని చెప్పారు. నారాయణపేట జిల్లా నుంచి ఇద్దరు అధికారులు రిటైర్డ్ కావడం బాధగా ఉన్న ఉద్యోగ జీవితంలో రిటైర్మెంట్ అనేది తప్పకుండా ప్రతి ఒక్కరికి వర్తిస్తుందని తెలిపారు. రిటర్మెంట్ తర్వాత ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో కుటుంబ సభ్యులతో హాయిగా శేష జీవితాన్ని గడపాలని, రిటైర్మెంట్ పొందినవారు కొత్త జీవితాన్ని ప్రారంభించాలని ఎస్పీ వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ లు రియాజ్, నాగర్ కర్నూల్ అదనపు ఎస్పీ భరత్, డీఎస్పీ నల్లపు లింగయ్య, సిఐలు శివ శంకర్, రామ్ లాల్, రాజేందర్ రెడ్డి, సోమ నర్సయ్య, ఆర్ ఐ నరసింహ, ఆర్ ఎస్ ఐ శివశంకర్, ఎస్సైలు పోలీస్ సిబ్బంది, అర్మడు రిజర్వు పోలీసు సిబంది. డిపిఓ, ఎస్ బి , డి సి ఆర్ బి ఐటి కోర్ స్టాఫ్, రిటైర్మెంట్ పొందుతున్న అధికారుల బంధువులు, తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లాను మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాము



తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి: శుక్రవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాస్థాయి నార్కోటిక్ కమిటీ సమన్వయ సమావేశం నిర్వహించగా కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో ఇప్పటి వరకు ఉన్న గంజాయి సాగు కేసులు, మాదక ద్రవ్యాలు వాడుతున్న వారి కేసులపై ఆరా తీయగా డిఎస్పీ కృష్ణ కిషోర్ వివరాలు తెలిపారు. 2016 నుండి జిల్లాలో (3) గంజాయి సాగు చేస్తున్న వారిపై కేసులు ఉన్నాయని, వాడిన వారు 17 కేసులు నమోదు అయినట్లు తెలిపారు. స్పందించిన జిల్లా కలెక్టర్ గంజాయి సాగు పై వ్యవసాయ విస్తీర్ణాధికారుల ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సాగును గుర్తించాల్సిన బాధ్యత ఏ.ఈ.ఓ ల పై ఉందన్నారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, కళాశాలల్లో యాంటి డ్రగ్ కమిటీలు ఏర్పాటు చేయాలని, కమిటీ లు ఏర్పాటు చేసినట్లు మండల విద్యాధికారి ధ్రువీకరణ చేసి ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. అన్ని సంక్షేమ హాస్టళ్లలో ను, గురుకుల, కే.జి.బి.వి ల్లోనూ కమిటీలు ఏర్పాటు చేసి విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల వచ్చే అనర్థాల పై అవగాహన కల్పించాలన్నారు. ఎక్కడైనా మాదక ద్రవ్యాల ఉత్పత్తి కానీ వాడకం కానీ జరిగినట్లు తెలిస్తే 8712671111 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయాలని సూచించారు. జిల్లాలో మాదక ద్రవ్యాల వినియోగం వాటి అనర్తాల పై విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత గంగ్వార్, డి ఎఫ్ ఓ నవీన్ రెడ్డి, ఆర్డీఓ పద్మావతి, డిఎస్పీ కృష్ణ కిషోర్, అబ్కారీ శాఖ సుపటిండెంట్ ప్రభు వినయ్, రవాణా శాఖ అధికారి మానస, విద్యా శాఖ అధికారి గోవిందరాజులు, సంక్షేమ శాఖ అధికారులు, డ్రగ్ ఇన్స్పెక్టర్ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మంచి క్రమశిక్షణ కలిగి ఉండాలి. ఏఎస్ఐ మసూద్.

తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి: మరికల్ మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో విద్యార్థులకు పోలీస్ కళాబృందం వారు బాల కార్మిక వ్యవస్థ, సైబర్ నేరాలు, సెల్ఫోన్ అతిగా వినియోగించడం వల్ల ఏర్పడే అనార్థాలు, రోడ్డు భద్రతా నియమాలు, సమయపాలన, అమ్మాయిలు మహిళల పై వేధింపులు, లీడర్షిప్ లక్షణాలు, గోల్ సెట్టింగ్, చదువుపై శ్రద్ధ, రోడ్డు భద్రత నియమాలు, పౌరుల హక్కులు మొదలగు విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ ఎస్ ఐ మసూద్ మాట్లాడుతూ... విద్యార్థులు చిన్నతనం నుండి మంచి క్రమశిక్షణతో బాగా చదువుకోవాలని చదువుతోపాటు వివిధ రకాల పుస్తకాలను చదవాలని నాలెడ్జ్ పెంచుకోవాలని బుక్స్ చదవడం వల్ల నాలెడ్జ్ పెరుగుతుందని తెలిపారు. అలాగే తల్లిదండ్రులను, పెద్దలను, గురువులను గౌరవించాలని మంచి సత్ప్రవర్తన కలిగి ఉండాలని తోటి విద్యార్థులతో స్నేహభావంగా మెలగాలని చిన్నతనం నుండి ఆటలపై శ్రద్ధ కనబరచాలని ఆటలు ఆడటం వల్ల శారీరకదారోఢ్యం, చురుకుదనం, తెలివితేటలు పెరుగుతాయని తెలిపారు. విద్యార్థులు ఇంటికెళ్లిన తర్వాత సెల్ ఫోన్ లతో ఎక్కువగా ఉపయోగిస్తున్నారని వాటివల్ల అనార్థాలు ఎక్కువ జరుగుతున్నాయని కావున విద్యార్థి దశలో సెల్ఫోన్లకి దూరంగా ఉండాలని తెలిపారు. మహిళలు, ఆడపిల్లలను ఎవరైనా లైంగికంగా మానసికంగా, శారీరకంగా వేధించిన, ర్యాగింగ్ చేసిన ధైర్యంగా పోలీసులకు తెలుపాలని వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అలాగే ప్రస్తుతం సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తోటి మిత్రులకు ఇరుగు పొరుగు వారికి సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించాలని విద్యార్థులకు సూచించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైనట్లయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930, డయల్ 100 ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులు వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని సీట్ బెల్ట్ ధరించాలని, అధిక స్పీడ్ తో వాహనాలు నడిపించరాదని తమ తల్లిదండ్రులకు విద్యార్థులు తెలియపరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబృందం సభ్యులు





సురేందర్ గౌడ్, శేఖర్, లింగన్న, రుఖ్య నాయక్, కళ్యాణి, హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు మొదలగు వారు పాల్గొన్నారు.

# ఘనంగా పీవీ నరసింహారావు జయంతి వేడుకలు



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూన్,28 : మాజీ ప్రధాని, ఆర్థిక రంగ సంస్కరణలకు ఆధ్యుడు బహుభాషా కోవిదుడు తెలుగు జాతి ముద్దుబిడ్డ భారతరత్న స్వర్గీయ పాములపర్తి వెంకట నరసింహారావు 101,వ జయంతిని కోరుట్ల పట్టణంలోని జువ్వాడి భవన్లో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నరసింగ రావు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావుల ఆదేశాల మేరకు శనివారం ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతమ్ రాజం, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ లు పివి నరసింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లడుతూ దేశానికి కాంగ్రెస్ పార్టీకి పీవీ నరసింహారావు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, ఎంబేరి నాగభూషణం, మ్యాకల నర్సయ్య, మోర్తాడ్ లక్ష్మీనారాయణ, చిటిమెల్లి రంజిత్ గుప్త, దండవేని వెంకట్, మాజీ కౌన్సిలర్ సోగ్రాభి, చిలువేరి విజయ్, గడేల అశోక్, తెడ్డు విజయ్, సమీర్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్తల మానభవుల దెబ్బతీయడానికి మళ్లీ ఫిరాయింపులు



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా నవపేట్ ప్రతినిధి 28: కాలే యాదయ్య కాంగ్రెస్ పార్టీలోకి రావడాన్ని వ్యతిరేకిస్తూ రేపు ఉదయం 10 గంటలకు నవాబుపేట మండల కేంద్రంలో ఆమరణ నిరాహార దీక్షకు కూర్చోబోతున్న నవపేట్ మండల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ గౌరవ ముఖ్యమంత్రివర్యులు రేవంతన్న యాదయ్య ను పార్టీలోకి చేర్చుకోవడం పై పునరాలోచించుకోవాలి గత పది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఎన్నో రకాలుగా హింసించిన కాలే యాదయ్య ని పార్టీలోకి చేర్చు కోవడంలో పునరాలోచించుకోవాలి చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మనోభావాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి కార్యకర్తల అభిప్రాయాలు మనోభావాలను అధిష్టానం పరిగణలోకి తీసుకోవాలి రేపు ఉదయం 10 గంటలకు నవాబుపేట మండల కేంద్రంలో ఆమరణ నిరాహార దీక్షకు కూర్చోవడం జరుగుతుంది అధిష్టానం పునరాలోచించుకోవాలి జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్ జై రేవంతన్న.

# వనపర్తి పట్టణ బిజెపి అధ్యక్షుడు బచ్చు రాము ఆధ్వర్యంలో ఆర్టీసీ ఆర్ఎం కు వనపర్తి ఆర్టీసీ పై వినతి పత్రం



తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి: మహిళా లకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల పెరుగుతున్న రద్దీ మరియు సరైన వసతులు మరియు పబ్లిక్ టాయిలెట్స్- కొరకు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని గద్దె ఎక్కిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 6 గ్యారెంటీ లలో ఒకటైన మహిళాల ఉచిత బస్సు ప్రయాణం వల్ల రోజు రోజుకు పెరుగుతున్న మహిళలు మరియు విద్యార్థి, విద్యార్థినిల ప్రయాణాల వలన రద్దీ ఎక్కువగా ఉండి చాలీ చాలని బస్సులు ఉండటం వల్ల ప్రయాణికులు అధిక సంఖ్యలో బస్టాండు ఆవరణలో గంటల కొద్ది వేచి ఉంటున్నారు వారికి సరైన సదుపాయాలు కల్పించగలరు వనపర్తి ఆర్టీసీ డిఎం కాంప్లెక్స్ ఆదాయం మీద వచ్చిన దుర్వినియోగం చేస్తున్నారని తెలిసింది కాబట్టి డియెం మీద ఎంక్వేరి చేసి వెంటనే తగు చర్యలు తీసుకోవాలి. " వనపర్తి పాత బస్టాండ్ ను పునః ప్రారంభించి మనుగాడలోకి తేవాలి. వనపర్తి ఆర్టీసీ బస్టాండ్ ప్రారంబించినప్పటి నుంచి ముత్రశాలు అంతంత మాత్రంగానే ఉన్నాయ్ ఇప్పటి జనాభ దృష్టిలో పెట్టుకొని వాటిని పెంచే విధంగా తగు చర్యలు వెంటనే తీసుకొని నూతన ముత్రశాలలను ఏర్పాటు చేయాలి. విద్యార్థిని, విద్యార్ధులకు ప్రత్యేక బస్సు ఏర్పాటు చెయ్యాలి.

ప్రయాణికులు కూర్చోడానికి ఇంకా కొన్ని సిట్లను ఏర్పాటు చేయాలి. ప్రయాణికులు తాగడానికి మంచినీటి వసతిని కల్పించాలి. పసిపిల్లల తల్లులకు పాలు ఇవ్వడం కోసం ప్రత్యేక క్యాబిన్ లు ఏర్పాటు చెయ్యాలి. గ్రామిన స్థాయిలో కొన్ని చోట్ల ఒకరిద్దరు మహిళ లు ఉండి బస్సు కోసం వేచి ఉన్న కూడా బస్సు ఆపకుండా వెళ్తున్నారు దీని కారణంగా మహిళలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ పై సమస్యలను వెంటనే పరిష్కరించే విదంగా చూడాలని భారతీయ జనతా పార్టీ వనపర్తి పట్టణ శాఖ తరుపున డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి రాయన్న సాగర్ రాజనగరం రవి అనిల్ కుమార్ గౌడ్ కృష్ణ పాల్గొన్నారు

# జాతీయ సమైక్యత యువ శిబిరము



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 28: కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జాతీయ సమైక్యత యువ శిబిరము కామారెడ్డి అందు పలు ఆసక్తికర అంశాలు నిర్వహించారు. దేశ యువతకు దేశ నిర్మాణంలో భాగంగా పంచుకోవడానికి వీలు కల్పించే యూత్ పార్లమెంట్ అనే అంశంలో విద్యార్థులకు బిజెపి నిర్వహించారు. విద్యార్థిలు ఎంతో ప్రతిభవంతంగా సమస్యలపై ఎంతో లోనైనా విశేషాలు అందించడం అద్భుతము అయితే ఇంతే కాక విద్యార్థులకు లాంగ్వేజ్ క్లాస్ లో నిర్వహిస్తారు దీనివల్ల ఒకరు భాషను ఇంకొకరు నేర్చుకుంటా నేర్చుకుంటారు దీనివల్ల ఒక ఒకరిపై ఇంకొకరికి గౌరవ భావం కలుగుతోంది తద్వారా అంతర్లీనగర దేశ సమగ్రతకు బీజం చేస్తుంది ఒకరు సంస్కృతిని ఇంకొకరు గౌరవించడం వల్ల జాతీయ సమైక్యత సాధించ బడతారు ని నిర్వాహకులు డాక్టర్ వెంకటేశ్వర్లు డాక్టర్ శ్రీనివాస్ లక్ష్మీ చారి ఏ ఎండి అల్లావుద్దీన్ తెలిపారు. సాయంకాలం కాల్వ నీటి గేమ్స్ నిర్వహణ రాత్రికి ఆయా రాష్ట్రాల సాంస్కృతిక కళ ప్రదర్శనాలు ఉంటుందని తెలిపారు.

# హ్యూమన్ రైట్స్ యాంటీ కరప్షన్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ గా మారగోని



తెలంగాణ కెరటం వలిగొండ ప్రతినిధిబీ జూన్ 28: యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ హ్యూమన్ రైట్స్ యాంటీ కరప్షన్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ గా వలిగొండ పట్టణ కేంద్రానికి చెందిన మారగోని శ్రీనివాస్ గౌడ్ ను నియమిస్తూ హ్యూమన్ రైట్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు,గుండారెడ్డి మల్లికార్జున రెడ్డి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో తనకు బాధ్యతలు అప్పగించిన జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ రెడ్డికి, నియామకానికి సహకరించిన సౌత్ ఇండియా చైర్మన్ రావులపల్లి తిరుపతయ్య, తెలంగాణ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు ఇటికాల మాధవి, ఎండి. సమిమ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మానవ హక్కులకు భంగం కలగకుండా ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా పోరాడుతానని తెలిపారు.

# ఘనంగా జడ్పీ చైర్మన్ జన్మదిన వేడుకలు



తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జూన్ 28: సంగారెడ్డి జిల్లానారాయణఖేడ్ నియోజకవర్గం భారత రాష్ట్ర సమితి నియోజకవర్గ కార్యాలయంలో నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఖేడ్ జడ్పిటిసి రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మాజీ వైస్ చైర్మన్ పరశురాం మాజీ ఎంపీటీసీ ముజామిల్, పట్టణ అధ్యక్షులు నగేష్ సెట్, నాయకులు దత్తు,దస్తగిరి తదితరులు ఉన్నారు.

# మాజీ ప్రధాని పీవీ నరసింహారావు కు ఘన నివాళులు అర్పించిన గుగ్గిళ్ల మాజీ సర్పంచ్




తెలంగాణ కెరటం బెజ్జంకి మండలం జూన్ 28 : మండలంలోని గుగ్గిళ్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ విశ్వోజు నాగభూషణం శుక్రవారం రోజున దివంగత మాజీ ప్రధాని, భారతరత్న పీవీ నరసింహా రావు 103వ జయంతిని పురస్కరించుకొని, హైదరాబాద్ లోని నెక్లెస్ రోడ్డులో పీవీ జ్ఞాన భూమి వద్ద ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమాలకు హాజరై, పీవీ కుటుంబ సభ్యులతో కలిసి ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్వోజు రంజిత్, సామజిక కార్యకర్త పిడిశెట్టి రాజు తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో అతిపెద్ద వెటర్నరీ హాస్పిటల్

దేశంలోనే అతిపెద్ద వెటర్నరీ హాస్పిటల్ అయిన 'మా సరస్వతి' ఇప్పుడు హైదరాబాద్‌లో తన సేవలు అందించేందుకు సిద్ధమైంది. నగరంలోని గగన్ పహడ్ వద్ద ఉన్న సత్యం శివం సుందరం గోశాల వద్ద తన బ్రాంచ్ ఏర్పాటు చేయనుంది. విమానాశ్రయంకు వెళ్లే దారిలో.. 5,100 అడుగుల విస్తీర్ణంలో ఆపరేషన్ థియేటర్, ఇంటెన్సివ్ కేర్ యూనిట్, రోగనిర్ధారణ సౌకర్యాలతో పాటు ప్రత్యేక వైద్యులు, సర్జన్లు, పారామెడికల్ సిబ్బందితో కూడిన మెడికల్ డిస్పెన్సరీతో ఈ హాస్పిటల్ ఏర్పాటు చేయనున్నారు. ఇది స్వయం సమృద్ధిగా ఏర్పాటు చేస్తున్న ఈ హాస్పిటల్‌లో.. ఆధునిక డయాగ్నోస్టిక్స్, ఎక్స్-రే యంత్రం, ఎండోస్కోప్, బ్లడ్ ఇన్సులిన్ ఎనలైజర్ ఇతర సౌకర్యాలతో పాటు అంబులెన్స్ సౌకర్యం కూడా ఉండనుంది. గగన్‌పహాడ్‌లోని సత్యం శివం సుందరం గోశాలలో 3,200 ఆవులు, బురుజుగడ్డ వద్ద ఉన్న గోశాలలో 2,800 ఆవులకు ఆశ్రయం కల్పిస్తూ.. దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద గోశాలగా పేరొందింది. జూలై మొదటి వారంలోనే ప్రారంభించే అవకాశం ఉంది. స్వర్ణకారుడైన 85 ఏళ్ల ధరమ్ రాజ్ రంకా.. ఆవులను రక్షించే లక్ష్యంతో గత 30 సంవత్సరాలుగా.. ఈ గోశాలను నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే.. వెటర్నిటీ హాస్పిటల్ ఏర్పాటనేది తన చిరకాల స్వప్నమని చెప్పుకొచ్చారు. ఈ అత్యాధునిక పశువైద్యశాల గగన్‌పహాడ్, బురుజుగడ్డలోని సత్య శివం సుందరం గోశాలల్లో ఉన్న 6,000 ఆవులను సంరక్షించడమే కాకుండా.. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి గొర్రెలు, మేకలు, కుక్కలు వంటి జంతువులకు కూడా సేవలను అందించనున్నారు.

# కొడంగల్ లో పనులు వెంటనే ప్రారంభించాలి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.





తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి: కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధి కి కడ క్రింద ఇప్పటికే మంజూరైన నిధులతో పనులను ప్రారంభించాలని చేయాలని నారాయణ పేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు సూచించారు. శుక్రవారం కొడంగల్ కడ కార్యాలయంలో కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి మంజూరైన నిధులతో చేపట్టాల్సిన పనులపై వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తో కలిసి నారాయణపేట్, వికారాబాద్ జిల్లాల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి పనులను అధికారులు తమ శాఖలకు నిర్దేశించిన పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలన్నారు. మంజూరు అయిన పనులకు టెండర్ల ప్రక్రియను వేగవంతం చేసి పనులకు ప్రారంభించాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రోడ్ల విస్తరణ, రోడ్ల బలోపేతానికి సంబంధించి పంచాయతి రాజ్, ఆర్ అండ్ బి శాఖల ఇంజనీయర్లు ప్రత్యేక దృష్టి సారించి పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. వివిధ కాలేజీల నిర్మాణం నిమిత్తం భూసేకరణ చేపట్టాలని, భూసేకరణ విషయంలో ఏదైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ తెలిపారు. కొడంగల్ లో ప్రభుత్వ ఆసుపత్రుల భవనాల నిర్మాణాల నమూనాలు, వైద్యుల నియామకానికి ప్రతిపాదనలు సమర్పించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. మిషన్ భగీరథ కింద ప్రతి ఇంటికి మంచినీరు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. నీటి ట్యాంకుల నిర్మాణాలకు, పైపులైన్ల పనులు, అవసరమైన నిధుల నిమిత్తం ప్రతిపాదన పంపాలని కలెక్టర్ తెలిపారు. కడ కింద నియోజకవర్గంలో మంజూరైన చెక్ డ్యాంల నిర్మాణ పనులపై , అటవీ శాఖ భూముల్లో జరుగుతున్న పనులపై కలెక్టర్ సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోడ్ల లో ఎక్కడ కుడా గుంతలు ఉండరాదని, ప్యాచ్ వర్క్ పనులు చేపట్టాలని, ప్రతి వార%శీ% నిర్వహించే సమీక్ష లో ప్రోగ్రెస్ ఉండాలని, కొడంగల్ నియోజకవర్గానికి సంబంధించిన గురుకుల పాఠశాలలు స్థానికంగా ఉండేలా అదేవిధంగా వసతి గృహాల నిర్మాణాలకై స్థల సేకరణ చేపట్టి వివిధ సంక్షేమ శాఖలకు కేటాయించాలని సూచించారు.

అనంతరం కొడంగల్ నియోజకవర్గంలోని కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి లోని ప్రతి వార్డు తిరిగి అక్కడి పరిస్థితులను, రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. ఎంత మంది డాక్టర్ లు, అంబులెన్సు లు ఎన్ని ఉన్నాయని పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి కి వచ్చే పెషేంట్లకు మెరుగైన సేవలు అందించాలని వైద్యాధికారులకు సూచించారు. సమీక్షా సమావేశంలో కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, పంచాయతీ రాజ్, ఇరిగేషన్, టీ ఎస్ఈడబ్లూఐడిసి, ట్రైబల్ వెల్ఫేర్, టీఎస్ఎంఐడిసి, మిషన్ భగీరథ ఈ ఈ లు, డి సి ఎచ్ ఎస్ ప్రదీప్, డాక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల సీటుకు రూ.100 కట్టి దరఖాస్తు చేయాలి.

తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 28: ఎస్సీ గురుకుల సంక్షేమ సొసైటీలో అయిదు నుంచి తొమ్మిదో తరగతి వరకు బ్యాక్‌లాగ్ సీట్ల భర్తీకి మరోసారి ఆన్‌లైన్లో దరఖాస్తులు తీసుకోవాలని గురుకుల సొసైటీ నిర్ణయించింది. విద్యార్థులు రూ.100 చెల్లించి వెబ్‌సైట్ ద్వారా జులై 12 వరకు దరఖాస్తు చేసుకోవాలని సొసైటీ కార్యదర్శి కోరారు. అలాగే విద్యార్థులు ఒక పాఠశాల నుంచి మరో పాఠశాలకు బదిలీ కోసం ఆన్‌లైన్లోనే దరఖాస్తు చేయాలని సూచించారు. జులై 31 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. బ్యాక్‌లాగ్ సీట్ల కోసం ఆన్‌లైన్లో రూ.100 చెల్లించి దరఖాస్తు చేయాలన్న నిర్ణయంపై తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఖాళీగా మిగిలిన సీట్ల భర్తీ కోసం ఇప్పటికే సొసైటీ పరిధిలో దాదాపు 800 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. వీటిపై ఇప్పటివరకు సొసైటీ అధికారులు ఎందుకు నిర్ణయం తీసుకోలేదని ప్రశ్నిస్తున్నారు.

అయిదో తరగతి మినహాయిస్తే 6, 7, 8, 9 తరగతి ఖాళీలు భర్తీ చేయకుండా తాత్సారం చేశారని, సీట్ల భర్తీ కోసం మరోసారి రూ.100 చెల్లించి ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్న నిర్ణయం సరికాదని పేర్కొంటున్నారు. గతంలో ప్రవేశ పరీక్షకు ఒకసారి ఫీజు చెల్లించామని, ఖాళీ సీట్ల భర్తీకి మరోసారి ఫీజు వసూలు చేయకూడదని కోరుతున్నారు. ఎస్సీ సొసైటీలో ఖాళీ సీట్ల భర్తీలో ప్రాధాన్యక్రమం పాటిస్తామని సొసైటీ వెల్లడించింది. తొలుత సొసైటీలో ప్రవేశాలు పొందినా చేరని వారికి, ప్రవేశపరీక్ష రాసిన వారికి, అనాథలు, సింగిల్ పేరెంట్ ఉన్నవారికి, దివ్యాంగులు, ప్రవేశపరీక్ష రాయని వారికి వరుస క్రమ ప్రాధాన్యత కింద భర్తీ చేస్తామని తెలిపింది. తల్లిదండ్రులు ఎవరూ సొసైటీ, ప్రాంతీయ సమన్వయకర్తల కార్యాలయాలకు రాకూడదని పేర్కొంది. విద్యార్థుల దరఖాస్తులు పరిశీలించిన అనంతరం అడ్మిషన్‌కు అర్హులైతే రిజిస్టరు మొబైల్‌నంబరుకు సమాచారం పంపిస్తామని ఎస్సీ సొసైటీ వివరించింది.

# ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం అందించేలా వైద్యులు వైద్య సిబ్బంది కృషి చేయాలి





జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ . తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి. శుక్రవారం నారాయణపేట జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో వైద్య శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్ని పీహెచ్సీలు ఉన్నాయని అడిగారు. ఎంతమంది మెడికల్ ఆఫీసర్లు ఉన్నారని ఇన్చార్జి మెడికల్ ఆఫీసర్లు ఎంతమంది ఉన్నారని అడిగారు. జిల్లాలో 87 సబ్ సెంటర్లు ఉన్నాయని, ఎమ్మెల్ హెచ్ వి 51 మంది ఉన్నారని డిఎంహెచ్వో తెలిపారు. సీసీ కెమెరాలు పనిచేస్తున్నాయా లేదా అని కలెక్టర్ అడిగారు 9 గంటలకు బయోమెట్రిక్ రిపోర్ట్ ఉండాలన్నారు. రోగులతో మర్యాదగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. ఆస్పత్రిలో నార్మల్ డెలివరీ జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి పీహెచ్సీలో నార్మల్ డెలివరీ శాతం పెంచాలన్నారు. ప్రస్తుతం నార్మల్ డెలివరీలలో రాష్ట్రంలోనే నారాయణపేట రెండవ స్థానంలో ఉందని డిఎంహెచ్వో కలెక్టర్కు వివరించారు. అనీమియా జూన్లో రిపోర్ట్ ఎంత ఉందని కలెక్టర్ అడిగారు. విద్యార్థులకు ఐరన్ మాత్రలు ప్రతి గురువారం వేయాలని కలెక్టర్ ఆదేశించారు. అదనపు కలెక్టర్ మయాంక్ మిథల్ మాట్లాడుతూ సబ్ సెంటర్ల వారీగా ఎన్ని పాఠశాలలు ఉన్నాయని ప్రతి గురువారం ఒక టాబ్లెట్ను విద్యార్థులకు లంచ్ తర్వాత అందజేయాలన్నారు. ప్రతి గురువారం ఏఎన్ఎం ఆశా వర్కర్లు పాఠశాలల్లో మాత్రుల పంపిణీకి చర్యలు తీసుకోవాలన్నారు. పిల్లలు పాపులేషన్ ఎంత ఉందో అడిగి తెలుసుకున్నారు. కేజీబీవీ లలో ప్రతి గురువారం ఐరన్ మాత్రలు వేయాలన్నారు. ఈ సమావేశంలో డిఎంహెచ్వో డాక్టర్ సౌభాగ్య లక్ష్మి,, అధికారులు,మెడికల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# భూకబ్జాలపై కన్నెర్ర!

-మొదటిపేజీ తరువాయి

కాదేది అనర్హం అన్నట్టుగా ఉంది. ఖాళీ ప్లేస్ కనిపిస్తే అక్కడ రాత్రికి రాత్రే బోర్డులు పాతేయడం కామన్ అయింది. కోట్ల రూపాయల విలువచేసే ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి మళ్లీ నిందితులే కోర్టులను ఆశ్రయిస్తున్నారు. ఏళ్ల తరబడి కోర్టుల్లో ఆ కేసులు పెండింగ్ గా ఉంటున్నాయి. దాంతో ప్రభుత్వం ఆ స్థలాన్ని ఎందుకు వినియోగించుకోలేకపోతోంది. ఇక మరికొం దరు ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకుంటున్నారు. మొన్నటి మియాపూర్ ఉదంతమే అందుకు బెస్ట్ ఎగ్జాంపుల్ పేదలకు భూములు పేరుతో ప్రభుత్వ ఆస్తిని కబ్జాకు పెట్టేశారు మళ్లీ పోలీసులు ఎంటరై వారిని అక్కడి నుంచి పంపించాల్సి వచ్చిం ది. మూడు నాలుగు రోజుల పాటు పోలీసులు అక్కడే పికెట్ ఏర్పాటు చేశారు. ఇలాంటి చర్యలతో ప్రభుత్వానికి నష్టం వాటిల్లుతుంది. అందుకే సిటీతో పాటు శివారు ప్రాంతాల్లో ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. సీనియర్ ఎఖా అధికారి నేతృత్వంలో స్పెషల్ వింగ్ ఏర్పాటు కానుంది. ఆస్తుల పరిరక్షణ విభాగం పేరుతో ప్రత్యేక వింగ్ కబ్జాదారులపై ఉక్కుపాదం మోపనుంది. సదరు అధికారి నేరుగా పురపాలకశాఖ కార్యదర్శికి లేదా సంబంధిత శాఖ మంత్రికి రిపోర్ట్ చేస్తారు. ఇందుకు సంబంధించిన జీవో త్వరలోనే వెలువడే అవకాశం ఉంది. ఈ వింగ్‌కు ప్రభుత్వం కొన్ని ప్రత్యేక అధికారాలు ఇవ్వనుంది. ఎందుకంటే కబ్జాలపై రెవెన్యూ అధికారులు మానిటరింగ్ చేస్తున్నారు. కానీ ఇతరత్రా పనుల వల్ల పూర్తిస్థాయిలో దానిపై ఫోకస్ పెట్టడం లేదు. అదే ప్రత్యేక విభాగం ఏర్పాటు అయితే ఆ వింగ్ ఎప్పుడూ ఆ పని మీదే ఉంటుంది.కబ్జాలు చేసిన వారిపై క్రిమినల్ చర్యలకు సిఫారసు చేస్తారు. అలాంటి భూములను గుర్తించి రక్షిస్తారు ప్రస్తుతం గ్రేటర్ తో పాటు ఊఓఆం పరిధిలో భూముల ధరలు విపరీతంగా ఉన్నాయి. ఎకరం భూమి ధర వందల కోట్ల రూపాయలు పలుకుతుంది. ధరలు పెరగడంతో కబ్జాలు కూడా పెరుగుతున్నాయి. బడాబాబులు రాజకీయ పలుకు బడితో ఇప్పటికే సర్కారు భూములను కబ్జా చేశారు. ప్రభుత్వ భూమి పక్కనే ఉన్న ప్రైవేట్ ల్యాండ్ ను కొనుగోలు చేస్తారు. తర్వాత ఆ ప్రభుత్వ భూమికే సున్నం పెట్టాలని చూస్తారు. కింది స్థాయి రెవెన్యూ సిబ్బందితో మిలాఖతై రికార్డులను సైతం తారుమారు చేస్తారు. కానీ ఇప్పుడు అవన్నీ కుదరవు. స్పెషల్ వింగ్ వారిపై ఉక్కుపాదం మోపనుంది. ప్రభుత్వ నిర్ణయంతో కబ్జాకోరులకు దడ మొదలైంది. ఇప్ప టికే కబ్జాల కు పాల్పడిన అక్రమార్కులకు గుబులు పట్టుకుంది. ఇన్నా ళ్లూ.. తమకున్న రాజకీయ పలుకుబడి, పరప తిని అడ్డం పెట్టుకున్నారు. ఇప్పుడు ప్రభుత్వం కూడా సీరియస్‌గా ఉంది. నేపథ్యంలో అధికారులు కూడా కఠినంగా వ్యవహరించనున్నారు. సో బీకేర్ ఫుల్.. ల్యాండ్ గ్రాబర్స్.

# కేసీఆర్ చేసిన తప్పులు మేం చేయం

-మొదటిపేజీ తరువాయి

ప్రతి ఏడాది జరిగే చెకింగ్ ప్రాసెస్ జరగకపోవడమే లేకనే రాష్ట్రంలో విద్యుత్ కోతలు. వాస్తవాలకు అనుగుణంగా మాత్రమే బడ్జెట్ ఉండాలని అధికారులకు స్పష్టంగా చెప్పాం. అంచనాలకు మించి ఊహాజనిత లెక్కలు వద్దని అధికారులను సూచించామని" సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

**ఆర్టీసీ లాభాలతో నడుస్తున్నాయి..**

"గత ప్రభుత్వం హయాంలో బడ్జెట్ విషయంలో అలాంటి తప్పులు ఏమి చేయదు. కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ వస్తుంది. ఫ్రీ బస్ పథకం వల్ల తెలంగాణ రాష్ట్రంలో రెవెన్యూ పెరిగింది. ప్రభుత్వం 300 కోట్లు చెల్లిస్తూ వస్తోంది.. ఆర్టీసీ నిర్వహణలో వచ్చే నష్టాలు తగ్గిపోయాయి. గత అప్పులతో సంబంధం లేకుండా చూస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆర్టీసీ లాభాలతో నడుస్తున్నాయి. రాష్ట్ర ఖజానాకు భారం ఉన్న సంక్షేమంపై దృష్టి పెడుతున్నా. రైతు రుణమాఫీ ప్రథమ లక్ష్యం. మిగిలిన అంశాలు పైన దృష్టి తర్వాత పెడతాం" అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

**మహిళలకు పీసీసీ ఇస్తే ఎలా ఉంటుంది.. రేవంత్ రెడ్డి అభిప్రాయమిదే**

టీపీసీసీ పదవిని మహిళకు ఇస్తే ఎలా ఉంటుంది? ఇదే ప్రశ్నను ఓ విలేకరి సీఎం రేవంత్ రెడ్డి వద్ద ప్రస్తావించగా.. సీఎం ఆసక్తికర సమాధానం ఇచ్చారు. హైదరాబాద్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. మహిళలకు పీసీసీ పదవి ఇస్తే బాగానే ఉంటుందని స్పష్టం చేశారు "పీసీసీ రేసులో ఎవరైనా ఉండొచ్చు. సామాజిక న్యాయంలో భాగంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈబీసీలు, మహిళలు ఇలా ఏ వర్గానికి చెందిన వారైనా ఉండొచ్చు. ఫిరాయింపులు అంతటా జరుగుతున్నాయి. కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లో ఎమ్మెల్యేలు ఫిరాయించారు. గతంలో నలుగురు టీడీపీ ఎంపీలను బీజేపీ చేర్చుకుంది. ఉచిత పథకాలను తప్పుపట్టడం సరికాదు. అవసరం ఉన్నవారికే సంక్షేమ పథకాలు అందాలి. ప్రధాని మోదీ గడిచిన10 ఏళ్లలో రూ.16 లక్షల కోట్లు కార్పొరేట్ కంపెనీలకు మాఫీ చేస్తే ప్రశ్నించే వారు లేరు. కానీ మహిళలు, రైతులు, పేదలకు రుణాలు మాఫీ చేయాలని చూస్తే తప్పుబడుతున్నారు" అని సీఎం రేవంత్ పేర్కొన్నారు

**4 రోజుల్లో రైతు రుణమాఫీపై మార్గదర్శకాలు**

రైతు రుణమాఫీపై నాలుగు రోజుల్లో మార్గదర్శకాలు విడుదల చేయనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పంట రుణాల మాఫీకి రేషన్ కార్డు ప్రమాణికం కాదని.. కుటుంబాన్ని గుర్తించడం కోసం మాత్రమేనని పేర్కొన్నారు. పాస్ బుక్ ఆధారంగానే రుణ మాఫీ ఉంటుందని తెలిపారు. రూ.2లక్షల వరకు మాత్రమే రుణమాఫీ ఉంటుందని చెప్పారు. రాష్ట్ర ఖజానాకు ఆర్థిక భారం ఉన్న సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రైతు రుణమాఫీ తర్వాత రైతు బంధు ఇతర పథకాలపై దృష్టి పెడతామని వెల్లడించారు. పంట రుణాలు మాత్రమే మాఫీ అవుతాయి తప్ప. బంగారంపై తీసుకున్న రుణాల మాఫీ కాదని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో విద్యుత్ కొరత లేదని.. పంపిణీలో మాత్రమే అంతరాయాలు ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తాము అధికారంలోకి వచ్చేసరికి ప్రతి ఏడాది జరిగే నిర్వహణ పనులు జరగడం వల్లే అంతరాయం ఏర్పడిందని చెప్పారు. కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన రెండు రోజుల్లో తెలంగాణ బడ్జెట్ సమావేశాలు ఉంటాయని తెలిపారు. తెలంగాణ బడ్జెట్ వాస్తవ అంచనాలకు అనుగుణంగా ఉండాలని అధికారులకు చెప్పానని అన్నారు.



అంచనాలకు మించి ఊహాజనిత లెక్కలకు మించి బడ్జెట్ ఉండకూడని అధికారులకు అదేశాలిచ్చానన్నారు. మండలాలు, రెవెన్యూ డివిజన్ విషయంలో కమిషన్ ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అసెంబ్లీలో చర్చించి బడ్జెట్ సమావేశాల తర్వాత కమిషన్ నియమిస్తామన్నారు. బీసీ కమిషన్ పదవీకాలం ఆగస్టుతో పూర్తవుతుందని.. కొత్త వారిని నియమించిన తర్వాత కుల గణన చేస్తామని చెప్పారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులపై దృష్టి సారించామని తెలిపారు. అన్ని శాఖలకు సంబంధించిన రాష్ట్ర మంత్రులు ఇప్పటికే కేంద్ర మంత్రులను ఒకసారి కలిశారని చెప్పారు. కేంద్ర బడ్జెట్‌కు ముందే రాష్ట్రానికి కావాల్సిన అంశాలను కేంద్రం దృష్టిలో ఉంచి ఎక్కువ నిధులు పొందే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు.

**కాంగ్రెస్ బీఫామ్ మీద గెలిచిన వారికే మంత్రి పదవి : సీఎం రేవంత్ రెడ్డి**

మంత్రివర్గ విస్తరణ, పీసీసీ అధ్యక్ష ఎంపికపై చర్చలు ప్రారంభమయ్యాయని సీఎం, టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. దీనిపై పార్టీ పెద్దలు సమాలోచనలు చేస్తున్నారని తెలిపారు. ఎవర్ని మంత్రివర్గంలోకి తీసుకోవాలి? ఎవరికి పీసీసీ అధ్యక్ష పదవి ఇవ్వాలనేది పార్టీ పెద్దలే నిర్ణయిస్తారని పేర్కొన్నారు. పీసీసీ రేసులో ఎవరైనా ఉండొచ్చని రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ ఎంపికలో సామాజిక న్యాయం తప్పనిసరిగా ఉంటుందని అన్నారు. బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మహిళలు, ఈబీసీల్లో ఎవరినైనా పీసీసీ చీఫ్‌గా ఎంపిక చేయవచ్చని పేర్కొన్నారు. మహిళలకు కూడా పీసీసీ ఇస్తే ఎలా ఉంటుందన్న ప్రశ్నకు రేవంత్ రెడ్డి స్పందిస్తూ.. ఇస్తే బాగానే ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇక కాంగ్రెస్ బీ ఫారం మీద గెలిచిన వారికే మంత్రి పదవుల్లో స్థానం ఉంటుందన్నారు. పార్టీ ఫిరాయింపులకు తెలంగాణ రాష్ట్రం ఒక్కటే ప్రత్యేకం కాదని ఆయన అన్నారు. కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లోనూ ఎమ్మెల్యేలు ఫిరాయించారని చెప్పారు. నలుగురు టీడీపీ రాజ్యసభ ఎంపీలతో ఏకంగా పార్టీనే.. బీజేపీ విలీనం చేసుకుందన్నారు. ఉచిత పథకాలను తప్పుపట్టడం సరికాదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అవసరం ఉన్నవారికే సంక్షేమ పథకాలు అందాలి తప్ప.. సంపన్నులకు కాదని స్పష్టం చేశారు. ప్రధాని మోదీ పదేళ్లలో రూ.16లక్షల కోట్లను కార్పొరేట్లకు మాఫీ చేస్తే ఎవరూ ప్రశ్నించరని.. మహిళలు, రైతులు, పేదలకు ఇస్తే మాత్రం తప్పుబడుతున్నారని అన్నారు.

**మార్పులు, చేర్పులు..!**

'కేసీఆర్ హయాంలో తీసుకొచ్చిన 'ధరణి'లో ఉన్న లోపాలు సరి చేసే పనిలో ఉన్నాము. ఆ తరవాత ఏ పేరు పెట్టినా నడుస్తుంది. కంప్యూటరైజ్ చేయాలా..? లేక మాన్యువల్ పద్ధతి పాటించాలా..? రెండే పద్ధతులు. ఏది చేయాలో అసెంబ్లీ ముందు పెట్టిన తర్వాతే నిర్ణయం ఉంటుంది. ఏ పాలసీ అయినా... ముందు అసెంబ్లీలో పెట్టి చర్చించిన తర్వాతే మార్పు చేర్పులతో తుది విధానం ప్రకటన చేస్తాము. ఐఏఎస్, ఐపీఎస్‌ల పోస్టింగ్స్‌లో రూల్స్ బ్రేక్ చేయం. కేసీఆర్ చేసిన తప్పులను మేం చెయ్యం' అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

**కరెంట్ కోతలు, ఆర్టీసీపై..!**

'రాష్ట్రంలో విద్యుత్ కోత లేదు పంపిణీలో అంతరాయాలు మాత్రమే ఉన్నాయి. మేము అధికారంలోకి వచ్చే సరికి ప్రతి సంవత్సరం జరిగే నిర్వహణ పనులు జరగడం వల్ల అంతరాయం ఏర్పడింది. కేంద్ర బడ్జెట్ ప్రవేశ పెట్టిన రెండు రోజుల్లో తెలంగాణ బడ్జెట్ సమావేశాలు ఉంటాయి. తెలంగాణ బడ్జెట్ వాస్తవ అంచనాలకు అనుగుణంగా ఉండాలని అధికారులకు చెప్పాను. అంచనాలకు మించి ఊహాజనిత లెక్కలకు మించి బడ్జెట్ ఉండకూడని అధికారులకు అదేశాలిచ్చాం. బడ్జెట్ వ్యవహారంలో గత ప్రభుత్వం అనుసరించిన విధానాలు అనుసరించాల్సిన అవసరం లేదు. మహిళలకు ఉచిత బస్సు పథకం వల్ల రెవెన్యూ పెరిగింది. ఆర్టీసీకి ప్రతి నెలా 350 కోట్లకు పైగా ప్రభుత్వం చెల్లిస్తుంది. 30 శాతం నుంచి ఆక్యుపెన్సీ రేషియో 80 శాతానికి పెరిగింది. దీనివలన ఆర్టీసీకి నిర్వహణ నష్టాలు తగ్గాయి. గత అప్పులతో సంబందం లేకుండా చూస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక లాభాలతో ఆర్టీసీ నడుస్తుంది. మహిళల ఉచిత రవాణా సదుపాయాన్ని ప్రభుత్వం ప్రతినెలా చెల్లిస్తోంది. దాని కారణంగానే.. ఆర్టీసీకి ఆదాయం పెరిగింది. మహిళలకు ఉచిత రవాణా సదుపాయం వల్ల టెంపుల్ టూరిజం పెరిగింది. అక్కడ జీఎస్టీ కూడా పెరిగింది' అని రేవంత్ చెప్పుకొచ్చారు.

**వాట్ నెక్స్ట్..?**

'రాష్ట్ర ఖజానాకు ఆర్థిక భారం ఉన్న సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నాం. రైతు రుణమాఫీ తరువాత రైతు బంధు ఇతర పథకాల పై దృష్టి పెడతాం. మండలాలు రెవెన్యూ డివిజన్ విషయం లో కమీషన్ ఏర్పాటు చేస్తామని చెప్పాం. అసెంబ్లీలో చర్చించి బడ్జెట్ సమావేశాల తరువాత కమిషన్ నియమిస్తాం. బీసీ కమిషన్ పదవీకాలం ఆగస్టుతో పూర్తవుతుంది. కొత్త వారిని నియమించిన తరువాత కుల గణన చేస్తాం. కాళేశ్వరం సంబంధించిన వాస్తవాలు అసెంబ్లీ ముందుకు తెస్తాం. చర్చల తరువాత డ్యాం సేఫ్టీ అథారిటీ నివేదిక, నిపుణుల సూచన మేరకు ముందుకు వెళతాం. రాష్ట్రం 7 లక్షల కోట్ల అప్పుల్లో ఉంది. మరో లక్ష కోట్ల వరకు పెండింగ్ బిల్స్ ఉన్నాయి. నెలకు రూ. 7 వేల కోట్ల అప్పులు కడుతున్నాం. రాష్ట్రం విడిపోయినప్పుడు నెలకు 6500 కోట్లు కట్టేవారు. రాష్ట్ర ప్రభుత్వం ఎక్కువ వడ్డీకి తీసుకున్న రుణాలు తక్కువ వడ్డీకి మార్చుకునే పనిలో ఉన్నాం. కేంద్రంతో సంప్రదింపులు చేస్తున్నాం. 7 నుంచి11 శాతం వడ్డీ వరకు రుణాలు తెచ్చారు. అవకాశం ఉన్నంత వరకు వడ్డీ తగ్గించే ప్రయత్నాలు చేస్తున్నాం. ఒక శాతం వడ్డీ తగ్గినా నెలకు 700 కోట్ల భారం తగ్గుతుంది. కేంద్రంతో చర్చలు జరిపి రుణాలకు వడ్డీ తగ్గించే అంశం ఒక కొలిక్కి తీసుకొస్తాం. అవసరమైతే తక్కువ వడ్డీకి ఇచ్చే వారి నుంచి డబ్బు తీసుకుని ఎక్కువ వడ్డీకి డబ్బు తెచ్చిన అప్పులు తీర్చేస్తాం. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులపై దృష్టి సారించాం' అని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.

**ప్రశ్నించరేం..?**

'అన్ని శాఖలకు సంబంధించిన మంత్రులు, కేంద్ర మంత్రులను ఇప్పటికే ఒకసారి కలిశారు. బడ్జెట్‌కు ముందే రాష్ట్రానికి కావాల్సిన అంశాలు కేంద్రం దృష్టిలో ఉంచి ఎక్కువ నిధులు పొందే ప్రయత్నం చేస్తున్నాం. ఉచిత పథకాలను తప్పుపట్టడం సరికాదు. అవసరం ఉన్నవారికే సంక్షేమ పథకాలు అందాలి.

# గనులపై కిం కర్తవ్యం!

-మొదటిపేజీ తరువాయి

ఏఎంఆర్ అనే ఓ ఆంధ్రాకంపెనీకి 30 ఏళ్ల పాటు లీజుకు ఇచ్చేశారు కేసీఆర్. సింగరేణికి అది కోలుకోలేని దెబ్బ తీసినట్లయింది. 2015లో అప్పటి మోదీ ప్రభుత్వం తెచ్చిన మినరల్స్ అండ్ మైన్స్ చట్ట సవరణకు పార్లమెంట్ లో బీఆర్ఎస్ మద్దతు కూడా ఇచ్చింది. గతేడాది కూడా కోయగూడెం, సత్తుపల్లి ఓసీపీలకు వేలం పెడితే సింగరేణిని నాటి బీఆర్ఎస్ సర్కార్ వేలంలో పాల్గొనకుండా చేయడంతో రెండు ప్రైవేటు కంపెనీలు వాటిని దక్కించుకున్నాయి. పైగా ఆ రెండు సంస్థలు కూడా గులాబీ బాస్ కు కావలసిన వారికే దక్కాయనే ఆరోపణలు ఉన్నాయి.నోటిఫై చేసిన 11 గనుల్లో కనీసం ఆరింటికైనా ఈ నెల 30వ తేదీలోగా వేలం ప్రక్రియను పూర్తి చేయాలని ఈ నెల 16న కేంద్ర గనుల శాఖ నుంచి రాష్ట్రానికి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇంత తక్కువ డెడ్‌లైన్‌తో కేంద్రం ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నదనే కోణం నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఆరాతీసింది. దీంతో కేసీఆర్ ప్రభుత్వ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. కేంద్రం నుంచి వచ్చిన తాజా ఉత్తర్వుల అనంతరం వేలం ప్రక్రియను ఆపడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవ తీసుకోవడంలేదంటూ బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేస్తున్న నేపథ్యంలో అప్పటి వాస్తవం వెలుగులోకి రావడం గమనార్హం. గనుల వేలానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది, స్పష్టమైన నిర్ణయం తీసుకున్నదీ రాష్ట్ర ప్రభుత్వమే అనేది ఇప్పుడు కీలకంగా మారింది.అప్పట్లో కేసీఆర్ సర్కార్ కేంద్రంలోని మోదీ సర్కార్ కు అనుకూలంగా ఉన్నందునే ఇప్పుడు వేలం ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశిస్తూ డెడ్ లైన్ విధించాల్సి వచ్చిందని కాంగ్రెస్ చెబుతోంది. రాష్ట్రంలో విలువైన ఖనిజ సంపదను కాపాడుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్న సమయంలో గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం బయటపడడంతో దానికి ప్రత్యామ్నాయం ఏంటనేది ఇప్పుడు అధికారులకు సవాలుగా మారింది. బొగ్గు గనులతో పాటు తెలంగాణలోని ఖనిజ సంపదను అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం విధ్వంసం చేసిందనే ఆరోపణలకు ఈ అంశాలు బలం చేకూరినట్లయింది. ఖనిజ సంపదను ప్రైవేటు కంపెనీలకు కట్టబెట్టేందుకే అప్పట్లో కేసీఆర్ ఈ నిర్ణయం తీసుకున్నారన్నది బహిర్గతమైంది. వాస్తవాలు ఇలా ఉండగా, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాత్రం.. కొత్తగా ఇప్పుడే బొగ్గు గనులను వేలం వేస్తున్నట్లు, అందుకు రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తున్నట్లు చేస్తున్న ట్వీట్లపై కార్మికులతో పాటుకార్మిక సంఘాల నేతలు మండిపడుతున్నారు. బొగ్గు గనులపై బీఆర్ఎస్ది డబుల్ గేమ్ అని ఫైర్ అవుతున్నారు.

## దొంగల్ల కలిసెటోళ్ల గురించి బాధలేదు..



-మొదటిపేజీ తరువాయి

దొంగల్లో కలుస్తున్న నాయకుల గురించి ఏమాత్రం ఆలోచించాల్సిన అవసరం లేదని, ఒకరు పోతే పదిమంది నాయకులను పార్టీ తీర్చిదిద్దుకుంటుందని కేసీఆర్ అన్నారు. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు ఒక లెక్కనే కాదని అన్నారు. సమైక్యవాదులతో కలబడి నిలబడి అత్యంత కష్టతరమైన తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు ఈ పరిస్థితులు ఒక లెక్కనా అని అన్నారు. తెలంగాణ ప్రగతి ప్రస్థానంలో చేరుకోవాల్సిన మైలురాళ్లు ఇంకా చాలా మిగిలి ఉన్నాయని, తెలంగాణ ప్రజల ఆకాంక్షలను, కలలను నెరవేర్చగలిగే అవగాహన మనకు మాత్రమే ఉందని అన్నారు. తెలంగాణ ఆత్మను అర్థం చేసుకుంటూ సమస్యల లోతును పట్టుకోగలిగి పరిష్కరించగలిగే సత్తా బీఆర్ఎస్‌కు మాత్రమే ఉందని అన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో పార్టీ కార్యకర్తల సమావేశం శుక్రవారం కూడా కొనసాగింది. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు ధైర్య వచనాలు చెప్పారు. కోరుట్ల, జగిత్యాల నియోజక వర్గాల నుంచి వందలాదిగా బీఆర్ఎస్ కార్యకర్తలు, నేతలతో కేసీఆర్ సమావేశమయ్యారు. పలు సూచనలు చేశారు. కోరుట్ల, జగిత్యాల నియోజకవర్గాల నాయకులు, ప్రజలతో సమావేశం కంటే ముందు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నేతలతో కేసీఆర్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. పార్టీ బలోపేతంపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు కేటీఆర్, ప్రశాంత్ రెడ్డి, కోరుట్ల, హుజురాబాద్ ఎమ్మెల్యేలు డా. సంజయ్, కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్, జీవన్ రెడ్డి, జాజాల సురేందర్, గంప గోవర్ధన్, హన్మంత్ షిండే, ఎల్ రమణ, జగిత్యాల జడ్పీ చైర్మన్ వసంత సురేష్, పెద్దపెల్లి బీఆర్ఎస్ నేత ఉష తదితరులు పాల్గొన్నారు.

**మొన్నటి ఎన్నికల్లో ప్రజలు బోల్తాపడ్డారు**

కొన్ని కొన్ని సార్లు ప్రజాస్వామ్యంలో అబద్ధపు ప్రచారాలను నమ్మి ప్రజలు బోల్తాపడుతుంటారని, మొన్నటి ఎన్నికల్లో అదే జరిగిందని కేసీఆర్ వ్యాఖ్యానించారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయినంత మాత్రాన నిరుత్సాహపడొద్దనీ, అధికారం ఉంటేనే పనిచేస్తామంటే పద్ధతికాదని పార్టీ కేడర్‌కు హితబోధ చేశారు. ఏ హోదాలోవున్న కానీ ప్రజల కోసం పని చేయాల్సిందేనని, అంతిమ లక్ష్యం తెలంగాణ ప్రజల సంక్షేమం అభివృద్ధి మాత్రమేనని అన్నారు. ఇంకా నెరవేరాల్సిన ప్రజల కలలను బీఆర్ఎస్ మాత్రమే నెరవేరుస్తుందన్నారు.

**మొన్న జగిత్యాల నుంచి ఒకాయన పోయి దొంగలల్ల కలిసిండు**

"ఆనాడు ఉద్యమంలకు దిగినప్పుడు మనతో ఎవరున్నారు?. నాడైనా నేడైనా నాయకులను తయారు చేసుకునేది పార్టీనే. మొన్న జగిత్యాల నుంచి ఒకాయన పోయి దొంగలల్ల కలిసిండు. బాధ పడేదేమీలేదు. ఆయనను తయారుచేసింది పార్టీనే. అంతకన్నా మెరుగైన నాయకత్వాన్ని పార్టీ తయారుచేసుకుంటది" అని కేసీఆర్ వ్యాఖ్యానించారు. కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కే. సంజయ్ కుమార్ ఒక పక్క డాక్టర్‌గా మరోపక్క ఎమ్మెల్యేగా ప్రజాసేవలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని కేసీఆర్ అభినందించారు. కాగా ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్, మాజీ మంత్రి ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి, కోరుట్ల ఎమ్మెల్యే డా సంజయ్, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, బాల్క సుమన్,జీవన్ రెడ్డి, జాజాల సురేందర్, గంప గోవర్ధన్, హన్మంత్ షిండే, ఎల్ రమణ, జగిత్యాల జెడ్పీ చైర్మన్ వసంత సురేష్, పెద్దపెల్లి టీఆర్ఎస్ నేత ఉష తదితరులు పాల్గొన్నారు.

**నిజామాబాద్ జిల్లా నేతలతోనూ భేటీ**

అంతకు ముందు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నేతలతో కేసీఆర్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. పార్టీ బలోపేతంపై నాయకులతో చర్చించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, జీవన్ రెడ్డి, గంప గోవర్ధన్, జాజల సురేందర్, హన్మంత్ షిండే, తదితరులు పాల్గొన్నారు.

## ఆగని వలసలు..



బీఆర్ఎస్‌కు షాక్‌లమీద షాక్‌లు తగులుతున్నాయి. తాజాగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య.. కారు దిగి హస్తం గూటికి చేరుకున్నారు. ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ సమక్షంలో కాంగ్రెస్? తీర్థం పుచ్చుకున్నారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు కాలే యాదయ్య. ఆయనతోపాటు పలువురు కాంగ్రెస్ సీనియర్ నేతలు ఉన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని చేవెళ్ల నియోజకవర్గం నుంచి యాదయ్య మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. 2014లో కాంగ్రెస్ తరపున గెలిచిన ఆయన.. ఆ తర్వాత బీఆర్ఎస్ గూటికి చేరారు. 2018 ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిచిన యాదయ్య.. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం 268 ఓట్ల తేడాతో బయటపడ్డారు. కాలె యాదయ్య చేరికతో కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సంఖ్య ఆరుకు చేరింది. దానం నాగేందర్, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరి, డాక్టర్ సంజయ్ ఇప్పటికే బీఆర్ఎస్‌కు బై చెప్పి కాంగ్రెస్‌లో చేరిపోయారు. చేరికలపై సొంత పార్టీ నేతల నుంచి అభ్యంతరాలు వ్యక్తమవుతున్నా.. %ూజజ% చీఫ్, ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి తగ్గేదేలే అంటున్నారు. ఈ జంపింగ్స్ ఇక్కడితో ఆగవని చెప్పకనే చెప్పేశారు. ఫస్ట్ సీజన్‌లో ముగ్గురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకున్న రేవంత్‌రెడ్డి.. తాజాగా సెకండ్ సీజన్‌ను పోచారం శ్రీనివాస్‌రెడ్డితో స్టార్ట్ చేశారు. ఓవైపు పాలనలో స్పీడు పెంచిన సీఎం రేవంత్ రెడ్డి.. అటు టీపీసీసీ అధ్యక్షుడిగా ఆపరేషన్ ఆకర్ష్ ప్రక్రియలో కూడా అదే దూకుడు కనబరుస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో 39 ఎమ్మెల్యే సీట్లు గెలుచుకుని ప్రతిపక్షానికి పరిమితమైన బీఆర్ఎస్ పార్టీ.. ఇటీవల పార్లమెంట్ ఎన్నికల్లో కనీసం ఖాతా కూడా తెరవకుండా పీకల్లోతు కష్టాల్లో పడింది. ఇటీవలే పార్టీ నేతలతో సమావేశమైన కేసీఆర్.. భవిష్యత్తుపై వారికి భరోసా కల్పించే ప్రయత్నం చేశారు. కానీ ఆ పార్టీ నుంచి మాత్రం వలసలు ఆగడం లేదు. సగం మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు.. తమ పార్టీలో చేరుతారని చెబుతున్నారు కాంగ్రెస్ నేతలు. మరోవైపు బీఆర్ఎస్ఎల్పీ విలీనమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి పావులు కదుపుతున్నట్టు రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. అందులో భాగంగానే వరుసగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను చేర్చుకుంటున్నట్లు తెలుస్తోంది. అధికారపార్టీ అనుకున్నట్టుగా 25 మంది ఎమ్మెల్యేలు చేరితే.. టెక్నికల్‌గా బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్‌లో విలీనం అయినట్టే లెక్క. మరోవైపు ఈ వరుస పరిణామాలతో కౌంటర్ ఎలా ఇవ్వాలో తెలియక గులాబీ పార్టీ ఉక్కిరిబిక్కిరవుతోంది.

Edited, Printed Published & Owned by **KUKKLA RAJU**, Printed at: **VARNITHA PRINTING PRESS**, 6 49/99, BEEDI WORKS COLONY, ADLOOR, KAMAREDDY DISTRICT 503111. TELANGANA STATE, Published at 3 22/76, ANNARAM VILLAGE, RAMAREDDY MANDAL, KAMAREDDY DISTRICT 503144, TELANGANA STATE, EDITOR: **KUKKLA RAJU**. **RNI NO TELTEL/2022/82307** Cell: 9032191112 **Email:** telanganakeratamnewspaper@gmail.com https://telanganakeratam.net